ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 17-01- 2024 సంపుటి: 14 , సంచిక: 285, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



### ప్రజల జీవన ప్రమాణాల

# మెరుగుదలే లక్ష్యం

## సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

- హైదరాబాద్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక కేంద్రం
- ఫిబ్రవరి 28న బయో ఏషియా సదస్సులో ప్రారంభంవేదిక అధ్యక్షుడు బర్గె బ్రెండ్, సీఎం రేవంత్‌రెడ్డి సంయుక్త ప్రకటన



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 54వ 'ప్రపంచ ఆర్థిక వేదిక' సదస్సులో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. ఈ వేదిక ఆధ్వర్యంలో 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్(సీ4ఐఆర్)'ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరింది. బయో ఏషియా-2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో మంగళవారం (16న) వేదిక అధ్యక్షుడు బర్గె బ్రెండ్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బృందం చర్చలు జరిపింది. అనంతరం ఈ విషయాన్ని సంయుక్తంగా ప్రకటించారు. జీవ వైద్య రంగంలో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తెలంగాణలో నెలకొల్పనున్న ఈ కేంద్రానికి ప్రపంచ ఆర్థిక వేదిక పరిపూర్ణ సహకారాన్ని అందించనున్నట్లు బర్గె బ్రెండ్ పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### విధుల్లో ఉన్న విశ్రాంత అధికారుల

# వివరాలివ్వండి

## నేటి సాయంత్రం వరకే గడువు - అన్ని శాఖలకు సీఎస్ ఆదేశం



హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): పదవీ విరమణ చేసి ప్రభుత్వంలో పలు హోదాల్లో కొనసాగుతున్న వారిపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించింది. రిటైరైన తర్వాత తిరిగి నియమితుల యిన, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న వారి వివరాలను అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వివరాలన్నింటినీ బుధవారం సాయంత్రంలోగానే ఇవ్వాలని స్పష్టం చేశారు. నీటిపారుదల, రోడ్లు-భవనాలు, జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు సహా పలు శాఖల్లో కీలక స్థానాల్లో.. రిటైరైన అధికారులు కొనసాగుతున్నారు. కొందరు సుదీర్ఘకాలం ఆయా శాఖల్లో అధిపతులుగా కూడా ఉన్నారు. ఎన్నికలకు ముందు పలువురి పేర్లను కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చి నెలదాటినా వారిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఒక రోజు గడువులోనే సీఎస్ వివరాలను కోరడం ప్రాధాన్యం సంతరించుకొంది.

**నీటిపారుదల శాఖలో కీలక ప్రాజెక్టులన్నీ వారి చేతుల్లోనే**

నీటిపారుదల శాఖలో కీలక ప్రాజెక్టులన్నీ పదవీ విరమణ చేసిన వారి చేతుల్లోనే ఉన్నాయి. ఇలా 13 మంది ఉన్నారు. వీరిలో నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) మురళీధర్, కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ (రామగుండం) వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఇంజినీర్ ఇన్ చీఫ్ (గజ్వేల్) పరిధిలో ఎస్‌ఈ వేణు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల చీఫ్ ఇంజినీర్ హమీద్‌ఖాన్, దేవాదుల ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, కన్సల్టెంట్ విజయ్ ప్రకాశ్, క్వాలిటీ కంట్రోల్ ఎస్‌ఈ రామశ్రీనివాసరావు, ఈఈ గోపాల్‌రెడ్డితోపాటు మరికొందరున్నారు.

తరువాయి 2వ పేజీలో...

### రెండు లక్షల ఉద్యోగాలు

# భర్తీ చేస్తాం..

## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి జనవరి 16 : సమగ్ర శిక్ష అభియాన్ నియామకాల్లో మిగిలిన పోస్టులు మెరిట్ ఆధారంగా భర్తీ చేసేందుకు కృషి. చేయాలని మెరిట్ సాధించిన అభ్యర్థులు కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. సమగ్ర శిక్ష అభియాన్ పోస్టుల నియామకాల్లో రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన పోస్టులు భర్తీ చేయాలని విన్నవించారు. 2019 నవంబర్ లో సమగ్ర శిక్ష అభియాన్ లో పోస్టుల భర్తీ కి నోటిఫికేషన్ జారీ చేసి, రాత పరీక్ష నిర్వహించి 2021 జనవరిలో మెరిట్ జాబితా జిల్లాల వారీగా విడుదల చేశారు. వివిధ కారణాలతో సమగ్ర శిక్ష అభియాన్ లో పోస్టులు మిగిలిపోతున్నాయి. మెరిట్ సాధించిన అభ్యర్థుల తో మిగిలిపోయిన పోస్టులు భర్తీకి కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ లో మిగిలిపోయిన పోస్టుల భర్తీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. డీ.టీ.ఎఫ్. ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్ని విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగ సంఘాలను సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా 317 జీ ఓ తీసుకు రావడం తో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 317 జీ.ఓ ను సమీక్షించి, ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని, జోన్లు రూపొందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయకపోవడం తో ప్రభుత్వ పాటశాలలు మూతబడుతున్నయని, రోజు రోజు కూ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని అన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ తో పాటు ప్రతి నివాసిత ప్రాంతంలో ముతబడిన పాఠశాలను పునః ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తో పాటు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# గోవు పెంపకంతో ఇంటింటా ఆధ్యాత్మికతకు బాటలు..

సురభి గోశాల నిర్వహణ తో ఆధ్యాత్మిక పెంపొందుతోంది

- సురభి గోశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు - గోశాల అభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ


2లో

### పంట పొలాలకు నీరు ఇవ్వకపోవడం పై ఎమ్మెల్యే దొంతి

# మౌనం ఎందుకు?

## పాకాల ఆయకట్టుకు సాగునీరు ఇస్తారా.? లేదా..?

- సంగెం కాలువకి దొంగచాటుగా అడ్డుకట్ట వేయడం ఏంటి? - అధికారులు ఉన్నట్టా.. లేనట్టా..?
- ప్రజా కలం పత్రికలో ప్రచురితమైన వార్తలతో స్పందించిన బిఆర్ఎస్ నాయకులు
- ఖానాపురం మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్





పంట పొలాలకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు చేసి

అంతలోనే కాలువకు అడ్డుకట్ట

ఒక్కసారిగా బెంబేలెత్తిన రైతులు - ఎమ్మెల్యే, అధికారులు ప్రకటన చేస్తేనే నార్లు పోసుకున్నామన్న రైతులు

ఎలాంటి సమాచారం లేకుండా సంగెం కాలువకు అడ్డుకట్ట వేస్తుంటే అడ్డుకున్న బుధరావు పేట రైతులు

ఖానాపూర్ మండలం ప్రజాకలం ప్రతినిధి ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు పూర్తి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు స్వయంగా ఎమ్మెల్యే ప్రకటించడంతో రైతులందరూ నార్లు పోసుకున్నాక సంగెం కాలువ రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా కాలువకు జేసీబీ సహాయంతో దొంగచాటుగా కాలువకు అడ్డుకట్ట వేస్తున్నారని రైతులకు తెల్వడంతో పదుల సంఖ్యలో బుధరావు పేట రైతులు వెళ్లి పనులను అడ్డుకుని,వాళ్ళను ప్రశ్నించడంతో వచ్చిన వారు పనులను ఆపేసి పారిపోయారు. ఈ సందర్భంగా బుధరావుపేట రైతులు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా ఇచ్చిన మాటకే నమ్మకం లేదంటే పోసుపోను మా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సమీక్ష సమావేశాలు నిర్వహించి తైబంది ప్రకటన విడుదల చేశాకనే మేము నార్లు పోసుకున్నామని అన్నారు. పైప్ లైన్ల ద్వారా గోదావరి నీళ్లు కూడ పాకాల సరస్సులోకి పోయించలేక దొంగచాటుగా అడ్డుకట్ట వేయించడాలు ఏంటని ప్రశ్నించారు.తైబంది ప్రకటిస్తే రైతులు డబ్బులు ఖర్చుపెట్టి నార్లు పోసుకున్నాక కాలువలకు అడ్డుకట్టలు వేసి రైతాంగాన్ని మోసగిస్తే పరిహారం చెల్లించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

జనవరి 16,ఖానాపురం మండలం, ప్రజాకలం ప్రతినిది

బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ... పాకాల సరస్సు ఆయకట్టుకీ మొత్తం తైబందినీ ఎమ్మెల్యే అధికారికంగా ప్రకటించడంతో రైతులు నార్లు పోసుకొని,కొంతమంది రైతులు దుక్కి,దమ్ము చేసుకున్నాక,నీళ్లురావని కాంగ్రెస్ పార్టీ నేతలు వితండ ప్రకటనలతో రైతులు ఆందోళన లొ ఉంటే, యాసంగి పంట విషయంలో ఆశలులేపి సరిచప్పుడూ లేకుండా ఎమ్మెల్యే మౌనంగా ఎందుకు ఉన్నట్టు. ముందుగానే డిసెంబర్ నెలలోనే 100% ఆయకట్టుకి తైబంది నిర్ణయించిన ఎమ్మెల్యే ఎక్కడ..? అని ప్రశ్నించారు. గత యాసంగి సీజన్ లో పెద్ది సుదర్శన్ రెడ్డి జనవరి 15 నాడు మొత్తం తైబంది ప్రకటించి 80 రోజుల పాటు రామప్ప- పాకాల ప్రాజెక్టు ద్వారా నీళ్లు పోయించి ఒక్క ఒకరం ఎండకుండా సాగునీరు అందించిండు అని అన్నారు. ఆయునోడు,కానోడు చోట, మోట నాయకులు కాంగ్రెస్ పార్టీ పేరుతో ప్రకటనలు చేసి రైతులను గ్రామాల వారిగా విడగొట్టి కొట్టుకునే కాడికి తెస్తుంటే ఎమ్మెల్యే ఉన్నట్టా..లేనట్టా...? అని ప్రశ్నించారు. పాకాల చరిత్రలోనే తైబంది విషయంలో ఇంత గందరగోళం ఏన్నడైనా ఉన్నదా..? ఎప్పుడూ రైతుల పక్షాన నిలబడే 'మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మళ్ళీ రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని అన్నారు.గోదావరి జలాల కోసం ప్రాజెక్టును కట్టి మండే ఎండాకాలంలో యాసంగికీ 100% నీళ్లిచ్చిన ఘనత పెద్దన్నదే అని తెలిపారు. వారం రోజులుగా పాకాల ఆయకట్టు రైతులు ఆందోళనగా ఉంటే ఎమ్మెల్యే మాట మాట్లాడకుండా రామప్పలో ప్రాజెక్టును చూడకుండా దొంగ,చిల్లర నాయకులను పంపడం చూస్తుంటే రైతుల్లో మరింత ఆందోళన పెరుగుతుంది అన్నారు. ఇప్పటికే నార్లు పోసుకున్న రైతులు,కౌలు చేస్తున్న రైతులు నిండా మునిగారు,నీళ్లులేక నారుమళ్లు దెబ్బతిన్నాయ్. వాళ్ళను మీ చేతకాని అవివేకంతో నిండా ముంచారు. ప్రతి ఎకరాకు జరిగే నష్టంకు కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే నే బాధ్యత వహించాలి ఉన్నారు. పైపులైన్ లో చిన్న లీకేజీని అరికట్టాల్సింది పోయి,దీన్నే అడ్డంపెట్టుకుని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న చేతకాని ఎమ్మెల్యే%ఆ%అధికారులు అని అన్నారు. ఒక్క ఎకరం ఎండిన ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. రెండు రోజుల లోగా కలెక్టర్ ,ఆర్డీవో అధికారికంగా ప్రకటన చేయాలి అని తెలిపారు. గతంలో కాంగ్రెస్ దొంగ నాయకులు ప్రాజెక్టు భూటకమని,పాకాల లోకి చుక్క నీరు వచ్చిన ఆ నీళ్ళతోటే "పెద్ది పాదాలు కడిగి నెత్తిమీద పోసుకుంటామని" వీళ్లు ప్రకటనలు చేస్తే...వీళ్ల నాయకుడు ఎమ్మెల్యే నేమో ప్రాజెక్టు ద్వారా 100% నీళ్లిస్తామని ప్రకటన చేసిండు. ఎమ్మెల్యేకు నీళ్లివ్వడం చేతకాకపోతే రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. మీకూ చేతకాకపోతే బహిరంగంగా క్షమాపణ కోరుతూ మాకు అప్పచెప్పండి. మా నాయకుడు "పెద్దన్న" ఆధ్వర్యంలో 100% సాగునీటిని అందించి రైతు పక్షాన నిలబడి పంటకు సరిపడా నీళ్లు అందించే బాధ్యత మేము మా పార్టీ( బి.ఆర్.ఎస్)తరుపున తీసుకుంటాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, రాగంపేట సర్పంచ్ ఐలయ్య,తక్కలపెల్లి బాబు రావు,మౌలానా,కర్ర క్రిష్ణా రెడ్డి,యాకుబ్ పాషా,కోరె సుధాకర్,రాధారపు అశోక్,రాం నర్సింహారెడ్డి,అశోక్,రామస్వామి, కుమార్,పూలు నాయక్,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అందరి ఆధార అభిమానాలు పొందుతున్న

# ప్రజాకలం దినపత్రిక : ఎస్ ఐ చిరంజీవి




మెట్ పల్లి, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) :నిజాలను నిర్భయంగా రాసన్తూ ప్రజా కలం దినపత్రిక ప్రజల ఆధార అభిమానాలు పొందుతుందని ఎస్ ఐ చిరంజీవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ప్రజా కలం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్ ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాత్రికేయులు ప్రజలకు ప్రజాస్వామ్యానికి మధ్య వారదులుగా ఉంటారని. పత్రికలు అవినీతిని వెలికితీయడంలో ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు, ప్రజా కలం దినపత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జోరుగేల శ్రీనివాస్, పింజారీ శివ కుమార్, బొల్లం రాజ్, చిలుముల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ మెరుగుదలకు సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపకల్పనలో ఈ కేంద్రం ద్వారా మార్గం సుగమమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. "ప్రపంచ ఆర్థిక వేదిక విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయి. అందుకే రెండింటి మధ్య అద్భుతమైన సమన్వయం కుదిరింది. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం. ప్రపంచ ఆర్థిక వేదిక అంతర్జాతీయ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. ఉభయుల భాగస్వామ్యంతో ప్రజలకు ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరి కొత్తగా పునర్నిర్వచించే ఆలోచనలున్నాయి. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**ఆరోగ్య సంరక్షణ, జీవ వైద్యశాస్త్ర కేంద్రం ఏర్పాటు తొలిసారి హైదరాబాద్‌లోనే**

ప్రపంచ ఆర్థిక వేదికకు సంబంధించిన సీ4ఐఆర్ నెట్‌వర్క్ ఇప్పటి వరకు అయిదు ఖండాల్లో విస్తరించి ఉంది. తెలంగాణలో నెలకొల్పనున్న ఈ కేంద్రం ప్రపంచంలో 19వది. అయితే దీనికి అనుబంధంగా ఆరోగ్య సంరక్షణ, జీవ వైద్య శాస్త్ర కేంద్రం ఏర్పాటు చేయనుండడం ఇదే తొలిసారి. ఆసియాలోనే జీవ వైద్య శాస్త్ర రంగానికి హైదరాబాద్‌ను ముఖ్య కేంద్రంగా పరిగణించనున్నారు. దీనికి స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఆరోగ్య సంరక్షణ, జీవ వైద్యశాస్త్ర విధానాల రూపకల్పన, పరిపాలన అంశాలపై ఇది దిశానిర్దేశం చేస్తుంది. రాష్ట్రంలో వచ్చే అయిదేళ్లలో 20వేల స్టార్టప్ ఇంక్యుబేటర్లను అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లో సీ4ఐఆర్ ప్రారంభంతో.. ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, కొత్త ఆవిష్కరణలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణను 'హెల్త్ టెక్ హబ్'గా, ప్రపంచ గమ్య స్థానంగా మార్చటంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని, గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు శామ్ బిషెన్ మాట్లాడుతూ.. అందరికీ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సాంకేతిక విధానాల లభ్యతకు ఈ ఒప్పందం దోహదపడుతుందన్నారు.

**ప్రపంచ వేదికపై తెలంగాణ**

దావోస్‌లో జరుగుతున్న ఈ సదస్సులో రాష్ట్రానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా రూపొందించిన ఈ వేదిక సదస్సుకు హాజరైన వారిని ఆకర్షిస్తోంది. బతుకమ్మ, బోనాల పండుగలు, చారిత్రక చార్మినార్ కట్టడం, చేర్యాల పెయింటింగ్, పోచంపల్లి ఇక్కత్ చీరలు, టీ హబ్, స్కైరూట్ ఏరోస్పేస్.. ఇలా విభిన్న అంశాల మేళవింపుతో తయారు చేసిన 'వాల్ డిజైనింగ్' ఈ పెవిలియన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు.. 'మీ కోసమే తెలంగాణ' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోర్డింగ్ ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఆకట్టుకునేలా ఉంది.

**భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం భేటీలు**

ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా 'తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి' అనే ప్రచారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం విజయవంతంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భారీ పెట్టుబడులే లక్ష్యంగా ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ వరుసగా కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. దావోస్ పర్యటనలో ఆయన మంగళవారం ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యక్షుడు బర్గె బ్రెండ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు.

# విధుల్లో ఉన్న విశ్రాంత అధికారుల వివరాలివ్వండి

మొదటి పేజీ తరువాయి...

రోడ్లు–భవనాల శాఖలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు రవీంద్రరావు, గణపతిరెడ్డితో సహా పదిమంది వరకు ఇంజినీర్లు ఉన్నట్లు సమాచారం. విద్యుత్తు శాఖలో పదవీ విరమణ చేసిన వారు అధిక సంఖ్యలో డైరెక్టర్లుగా కీలక స్థానాల్లో ఉన్నారు. సుమారు 12 మంది ఉన్నట్లు సమాచారం. జెన్‌కోలో ఇద్దరు, ట్రాన్స్‌కోలో నలుగురు, డిస్కంలలో ఆరుగురు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రెడ్‌కో ఎండీ కూడా విశ్రాంత అధికారే. తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ ఎండీ నేతి మురళీధర్‌తో పాటు ఉమ్మడి జిల్లా స్థాయుల్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు కూడా అనేకమంది ఉన్నారు. అయితే అపెక్స్ బ్యాంకు ఎండీ పదవికి దరఖాస్తులు ఆహ్వానించడంతో రిటైరైన మురళీధర్ ఎంపికై కొనసాగుతున్నారు. కొన్ని శాఖల్లో అధికారులు దశాబ్దకాలం నుంచి కూడా రిటైరయ్యాక సర్వీసు పొడిగింపులో ఉన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, బోర్డులు ఇలా అన్నింటిలో పదవీ విరమణ చేసి ఇంకా వివిధ విధుల్లో కొనసాగుతున్న అందరి వివరాలను అత్యధిక ప్రాధాన్యమిచ్చి పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులందరినీ ఆదేశించారు. వారి విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. విభాగం, అధికారి, ఎప్పుడు పదవీ విరమణ చేశారు, తిరిగి ఎప్పుడు చేరారు, ప్రస్తుత హోదా, పని చేస్తున్న స్థానంలో గడువు ఎప్పటిలోగా ముగుస్తుందన్న వివరాలను పంపాలని స్పష్టం చేశారు.

# జనవరి 22 న ఇంటింటా దీపావళి జరుపుకోవాలి

- ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ
- భక్తి పరవశ్యంలో శ్రీరామ భక్తులు - అలరించిన అయోధ్య అక్షింతల శోభాయాత్ర
- ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు వితరణ



కాల్వ శ్రీరాంపూర్,జనవరి16:(ప్రజా కలం ప్రతినిధి) అయోధ్యలో ఈనెల 22న శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపనోత్సవం సందర్భంగా సాయంత్రం ఇంటింట దీపావళి జరుపుకోవాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ గ్రామ ప్రజలకు కోరారు. ఆదివారం మండలంలోని మొట్లపల్లి,మీర్జంపేట గ్రామాలలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొట్లపల్లి గ్రామంలో శ్రీరామ భక్తులు నూతనంగా నిర్మించే దేవాలయం వద్ద అయోధ్య రామాలయం ట్రస్ట్ వారి నుంచి వచ్చిన అక్షింతలకు పురోహితులు సతీష్ శర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామంలో శోభాయాత్రతో తరలివెళ్లి ఇంటింటికి అక్షింతలు,అయోధ్య చిత్రపటాలు పంపిణీ చేయగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలు చిత్రపటాలు కుటుంబ సమేతంగా స్వీకరించారు. ఈ సందర్భంగా సతీష్ శర్మ మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో నిర్మించే రామ మందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్రి ప్రతి ఇంటి ముందర 5 దీపాలను వెలిగించి దీపావళి పండుగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. శ్రీరామ అక్షింతలు చల్లుకొని స్వామివారి ఆశీర్వచనం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె శ్యామ్,ఎంపీటీసీ బోలమల్ల కౌసల్య శంకర్,వార్డు సభ్యులు గాదర్ల మోహన్,శ్రీరామ భక్తులు దుర్గం రాజేష్,దుమ్మటి రవి,గాదర్ల వెంకట రాజం గౌడ్,అట్టేపెల్లి నరేష్,గాదర్ల శ్రీనివాస్,దొమ్మటి భాస్కర్,మోహన్ రెడ్డి,గాదర్ల రవి,బొమ్మ శ్రీనివాస్,సముద్రాల శ్రీనివాస్,బుర్ర హరీష్,రజినీకాంత్,గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోవు పెంపకంతో ఇంటింటా ఆధ్యాత్మికతకు బాటలు..

## సురభి గోశాల నిర్వహణ తో ఆధ్యాత్మిక పెంపొందుతోంది

- సురభి గోశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు
- గోశాల అభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ





జగిత్యాల ప్రతినిధి జనవరి 16 : సంక్రాంతి పండుగ కనుమను పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ శివారులోని సురభి గోశాలను, రాయికల్ మండలంలోని కొయ్యడి మహిపాల్ గోశాల ను సందర్శించి, గోవులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కుటుంబ సభ్యులతోపాటు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గోవులకు నూతన వస్త్రాలు కప్పి, పూజ చేశారు. కుటుంబ సమేతంగా గోశాలలో పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గోమాతకు పూజ చేస్తే దేవతలందరి ఆశీస్సులు అందుతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పశువుల సంరక్షణ కోసం సురభి గోశాల నిర్వహణ అభినందనీయం. సురభి గోశాల ఆధ్యాత్మిక కేంద్రంగా వీరాజిల్లుతోంది. ప్రతి ఇంటికో గోవును పెంచుకుంటే పాల ఉత్పత్తి తో పాటు ఆధ్యాత్మికత పెంపొందుతుంది. గత ప్రభుత్వం పాలనలో పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కేవలం ప్రకటనలకే పరిమితమైందని, లీటరు పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహం ప్రకటించి నాలుగేళ్లు గడిచిన ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. సురభి గోశాల అభివృద్ధికి సహకరిస్తామని, పది లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటా గోవు పెంచుకునేలా ప్రభుత్వపరంగా సహకరిస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.





# గ్రామాలలో సంక్రాంతి సంబరాలు

## అలరించిన రంగవల్లులు,వాకిళ్ళలో గోబెమ్మలు

### చిన్నారుల గాలిపటం విన్యసాలు - గోదుర్ లో నాటికలు, సైకిల్ పందాలు

మెట్ పల్లి, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) : ఇబ్రహిపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపూర్, యామపూర్, తిమ్మపూర్ తండ,ఫకిర్ కోండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్,ములరాం పుర్, ఎర్దండీ, కోమటి కోండాపుర్,వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహిపట్నం, కోజన్ కోత్తుర్, కేశాపుర్ గ్రామలలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘణంగ జరిగాయి. మహిళలు తమ వాకిట్లో కల్లాపి చల్లి రకారకాల రంగ వళ్ళులు వేసి గోబ్బెమ్మలు పెట్టి నవదాన్యం తో పుజించారు. యామపూర్ గ్రామం లో బైరి సోని అయెధ్య లో నిర్మాణం చేసి రామమందిర ముగ్గవేసీ అందరిని అకట్టుకుంది. గ్రామలలో చిన్నరులు గాలిపటం లు ఎగవేసి అనదోత్సవం తో పండుగ జరుపుకున్నారు. గోదుర్ గ్రామంలోని కళవేదిక లో డాన్స్ బేబీ డాన్స్,వలు నాటికలు,సైకిల్ పోటి,పోట్టెల పోటీలు జరిగాయి. అయా గ్రామలలో క్రికెట్, ముగ్గుల పోటీలు జరిగాయి. ఈకార్యక్రమంలో అయాగ్రామల ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పోలీసుల బృందం




జనవరి 16, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి : నర్సంపేటలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఈస్ట్ జోన్ టీసీపీ రవీందర్. ఆయన మాట్లాడుతూ..నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా ప్రశ్నిస్తున్న పత్రిక ప్రజా కలం తెలుగు దినపత్రిక అని వరంగల్.ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు. మంగళవారం సాయంత్రం నర్సంపేటలో ఏసీపీ తిరుమల. సీఐ. రవికుమార్. ఎస్సై రవి. ఆధ్వర్యం లో ప్రజాకలం2024. తెలుగు దినపత్రిక ను ఆవిష్కరించారు ప్రజా కలం తెలుగు దినపత్రిక నూతనంగా వెలువడే క్యాలెండర్ చాలా ఆకర్షణంగా ఉందని అనతి కాలంలోనే ప్రజా ప్రతినిధులకు చేరువ కావడం సంతోష నియమని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటూ ప్రజా కలం తెలుగు దినపత్రిక నర్సంపేట ఆర్సి ఇబ్రహీం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ అక్షరం. విలేకర్. వెంకట్ నారాయణ గౌడ్. ఉదయం. పత్రిక విలేకర్ జూలూరి నరేష్. పాల్గొన్నారు

# నర్సంపేటలో ఏటీఎంలను ధ్వంసం చేసిన నిందితుడిని పట్టుకున్న పోలీసులు




జనవరి16, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి : నర్సంపేట పట్టణ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన లో ఏటీఎం ల పై రాళ్ల దాడి జరిగిన ఘటన ఉదయం వెలుగులోకి రాగా అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఏటీఎం ధ్వంసం సంఘటనకు పాల్పడిన నిందితుడిని పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,ఏసిపి తిరుమల్ తో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రానికి మేడిద వంశీ జల్సాలకు అలవాటు పడి గత రాత్రి ఏటీఎం లలో చోరికి ప్రయత్నం చేయగా విఫలం చెంది ఏటీఎం లపై రాళ్ల దాడి చేసినట్లు తెలిపారు. ఘటన జరిగిన గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. నిందితుడిని పట్టుకోడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రవి కుమార్,ఎస్సై రవి,కానిస్టేబుళ్లు అక్బర్ పాషా,రమేష్,శ్రీధర్ లను ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ రివార్డ్ అందజేసి అభినందించారు.

**ఏటీఎం ల ధ్వంసం..** నర్సంపేట పట్టణ కేంద్రంలోని ద్వారక పేట రోడ్డులో ఉన్న ఎస్ బి ఐ బ్యాంకుకు చెందిన ఏటీఎం , వరంగల్ రోడ్డులో ఉన్న హెచ్డిఎఫ్సి కి చెందిన ఏటీఎం లపై దుండగులు రాళ్ల దాడికి యత్నించారు. ఈ దాడిలో ఏటీఎం ల డిస్ప్లే లు ధ్వంసం అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడికి యత్నించిన వారి వివరాలు తెలుసుకునే వారిని అరెస్ట్ చేశారు విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్టు చేశామని తెలిపారు...

అలాగే. ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ. యువత చెడు అలవాట్లు మానుకొని మంచి బాటలో ప్రయాణించాలని ఎవరైనా తప్పు చేసినట్లు చెడు వ్యసనాలకు అలవాటు అవుతున్నట్లు ప్రజ ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఉన్న నిర్భయంగా 100 డయల్ కు ఫోన్ చేయచ్చని కోరారు..భూ తగాదాలు ఉన్న బెదిరించి ఒకరి భూమి మరొకరు లాక్కొని దొంగ పత్రాలు సృష్టించి భూములు లాక్కోవడం లాంటి జరిగితే అది ఎంతటి వారైనా సహించేది లేదని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ అన్నారు..

# పదోతరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## నాటి గురువులకు ఘన సన్మానం - 17ఏళ్ల జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు




తల్లాడ జనవరి 16 (ప్రజాకలం న్యూస్) : లితల్లాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆ పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందరూ కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ, రామారావు, అక్బర్, కాలేశ్వర రావు, రమణలను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడటం సంతోషకరమన్నారు. విద్య ద్వారానే బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. అనంతరం అందరూ కలిసి సంహపక్తి భోజనాలు చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొల్లమందల నాగబాబు (మీసేవ), అప్పారావు, మురళి, సురేష్, నరేష్, కామేశ్వరి, అనూష, నాగమణి, శంకర్, అశోక్, నాగరాజు, బాలకృష్ణ, సురేష్, శైలజ, తిరుపతమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయి

## - ఎస్సై టి.శ్రీనివాస్ - సర్పంచ్ గోనె శ్యామ్
## - సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు



కాల్వ శ్రీరాంపూర్,జనవరి16:(ప్రజా కలం ప్రతినిధి)జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవడం కోసం జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం ఎంతో సంతృప్తినిస్తాయని ఎస్సై టి.శ్రీనివాస్ సర్పంచ్ గోనె శ్యామ్ లు అన్నారు. మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినన్ని పురస్కరించుకొని స్వర్గీయ మేకల యశోద జ్ఞాపకార్థం ఆమె తనయుడు మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు స్థానిక ఎస్సై టి.శ్రీనివాస్,సర్పంచ్ గోనె శ్యామ్ లు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలకు ఈ పోటీలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం,హెడ్ కానిస్టేబుల్ వీరయ్య,మమత,వార్డు సభ్యులు సముద్రాల రాజేశం,దొమ్మటి శంకరమ్మ దేవయ్య,ప్రేమలత మల్లయ్య,గాదర్ల శ్రీనివాస్ గౌడ్,దొమ్మటి రవి,వెంకటేష్ గౌడ్,అట్టెపల్లి నరేష్,బుర్ర హరీష్, కాసగోని ప్రశాంత్,తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముని అక్షింతల వితరణ



కాల్వశ్రీరాంపూర్,జనవరి15:(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని మల్యాల గ్రామంలో అయోధ్య రామాలయ ట్రస్ట్ వారి నుంచి వచ్చిన అక్షింతలను శివాలయంలో పురోహితులు నిట్టూరి సతీష్ శర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని భక్తులకు ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు,చిత్రపటలు పంపిణీ చేస్తూ అయోధ్య రామాలయ ప్రాముఖ్యతను వివరిస్తూ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక రాజేశ్వరి,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మాజీ సర్పంచ్ జక్కు రవీందర్,నిట్టూరి సరిత,మాజీ సర్పంచ్ పడాల కుమారస్వామి,ఆలయ చైర్మన్ పున్నమనేని వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ కాసర్ల సాగర్ రెడ్డి,హనుమంత రెడ్డి,మామిడాల చంద్రమౌళి,కడారి నవీన్,రెండ్ల నగేష్,బసవత్తుల జ్ఞానేంద్ర చారి, వార్డు సభ్యులు పంజల ప్రియాంక సురేష్,ఏరాబటి రవి,లెక్కల శ్రీనివాస్ రెడ్డి,మూడెత్తుల రాజయ్య,కాసర్ల శ్రీధర్ రెడ్డి,గుండు శంకరయ్య,లోనే మాదయ్య,వడ్లకొండ సాయిలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన చట్టం ద్వారా డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరం



మెట్ పల్లి, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని లారీ డ్రైవర్ అండ్ క్లీనర్ యూనియన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి లో జరుగుతున్న లారీల సమ్మె లో భాగంగా మంగళవారం లారీ డ్రైవర్లు క్లీనర్లు లారీల ముందు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ప్రమాద చట్టం ద్వారా లారీలు నడిపే డ్రైవర్లకు వారి కుటుంబాలు నడిరోడ్డు మీద పడే విధంగా ఉందని ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నూతన చట్టం ద్వారా డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండి సలీం ఖాన్,షేర్ వేణు,ఎండి అజీష్ , సోమిని రవి, భాస్కర్, ఫిరోజ్ ఖాన్, ఎండి రఫిక్ తదితరులు డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పై అభిమానాన్ని చాటిన మహిళ

గొల్లపెల్లి జనవరి 16 ప్రజాకలం ప్రతినిధి ప్రశాంత్ గౌడ్ : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపెల్లి గ్రామంలో కొత్తగా ఏర్పాటు అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యాసం 6 గ్యారంటీల పథకం గొల్లపల్లి మండలం రపెల్లి గ్రామానికీ చెందిన తంగెళ్ళ రజిత ఆరు గ్యారంటీల ముగ్గు వేసి దాని చుట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్లను రాసి పార్టీపై అభిమానాన్ని చాటుకుంది



# క్రికెట్, వాలిబాల్ టోర్నీ విజేతలకు ట్రోఫీ ల ప్రధానం

మెట్ పల్లి, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) :ఇబ్రహీపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో సంక్రాంతి క్రికెట్ సంబరాల సందర్భంగా వేములకుర్తి ఎంపిటిసి దేశెట్టి మమత–రాజరెడ్డి,వివేకానంద 160 వ జయంతి వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ లు నిర్వహించగా గెలుపొందిన యుత్ సభ్యులకు ట్రోఫీ లను సంక్రాంతి పండగ సంధర్భంగా వేములకుర్తి గ్రామపంచాయతీ కార్యలయం అవరణం ముందు సమావేశ మండపంలో క్రికెట్ టోర్నీ విన్నర్ అరె సురేందర్ టిం,రన్నర్ దోనికెన సతిష్ టిం సభ్యులకు కప్పులు అందచేశారు సాయి టీంబర్ డిపో నిర్వహకులు కోంపెల్లి మహేంధర్ రావు విన్నర్ కు రుపాయలు 2 వేలు,రన్నర్ కు 1 వేయ్యి నగదు అందచేశారు. వాలిబాల్ టోర్నీ విన్నర్ వివేకానంద అసోసియేషన్,రన్నర్ సున్నం రాకేష్ టీం లకు కప్పులు,ట్రోఫీ లతో పాటు నాయకులు సన్నం సత్యం విన్నర్ కు రుపాయలు 2వేలు,రన్నర్ కు రుపాయలు 1వేయ్యి అందచేశారు. కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలు నిర్వహించిన దేశెట్టి రాజరెడ్డి, సున్నం సత్యం, కోంపెల్లి



మహేంధర్ రావు లను యుత్ సభ్యులు శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, నాంపెల్లి వెంకటాద్రి ,రాధరపు దేవదాస్ ,బుర్ర ముత్యం, కోటగిరి ప్రభాకర్,టోర్నీ నిర్వహకులు అరె నరేంధర్,పట్నం నవిన్, అన్నరపు శ్రీకాంత్, కల్లేద నరేంధర్, అన్నరపు రాకేష్ ,పెంట మహేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి



కాల్వ శ్రీరాంపూర్,జనవరి16:(ప్రజా కలం ప్రతినిధి)మండల కేంద్రంలోని హరి హర క్షేత్రంలో శ్రీ అత్తులూరి బాలశంకర్ గురు స్వామి ఆధ్వర్యంలో మండల దీక్ష చేపట్టిన(27)మంది అయ్యప్ప దీక్షాపరులకు ఇరుముడి కట్టే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప దీక్షపరులనై గురు స్వామి అత్తులూరి బాలశంకర్ తో పాటు స్వాములకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. తిరిగి దీక్షపరులు మాజీ ఎంపీపీ ని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాగా,ఇట్టి కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దగ్గరగా ఉండి ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు,మాజీ ఎంపీపీ కి అయ్యప్ప దీక్షాపరులు వారి కుటుంబ సభ్యులు ఆశీర్వచనం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని రాయమల్లు,కల్వల శ్యామ్,దాగేటి రామచంద్రం,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేగావత్ తండాలో ముగ్గుల పోటీలు

రుద్రంగి, జనవరి16 (ప్రజాకలం ప్రతినిధి) సంక్రాంతి అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది రంగురంగుల ముగ్గులు అందులోని గొబ్బెమ్మలు సంక్రాంతి రోజున ఏ ఇంటిముందు చూసిన మహిళలు ముగ్గులు వేస్తూ ఉంటారు. అలాంటి పండగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహిస్తే మహిళల ఉత్సాహమే వేరు. రుద్రంగి మండలంలోని దెగవత్ తండా గ్రామంలో సర్పంచ్ దెగవత్ సరితా తిరుపతి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇట్టి ముగ్గుల పోటీల్లో 150 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల కలర్స్ తో ముగ్గులు వేసి వారి నైపుణ్యన్నీ ప్రదర్శించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మన సాంస్కృతి సంప్రదాయలాకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా



జరుపుకోవాలని కోరుకున్నట్టు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన దేగావత్ తండ గ్రామ ప్రజలకు యువకులకు విడిసి సభ్యులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జ్యోతి తిరుపతి,బింగల్ డిప్యూటీ రేంజర్ బానోత్ దేవదాస్ నాయక్,బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేవా నాయక్. యువకులు మహిళలు గ్రామస్తులు వర్మ్యా ఆనంద్, తిరుపతి, బాలు, పాల్గొన్నారు.

# ఇంటింటికీ కాషాయ జెండా వితరణ



రాయికల్,జనవరి 16(ప్రజాకలం ప్రతినిధి) అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ సందర్భంగా భూపతిపూర్ గ్రామంలో ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఎగరేయాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన రామ భక్తుడు గోనె రాములు–లక్ష్మి దంపతులు కుమారుడు అమరేశ్వర్ ప్రతీ ఇంటికి రాముడి చిత్రం ప్రతిబింబించే కాషాయ జెండాను వితరణ చేసారు. వెయ్యి జెండాలను సిద్ధం చేసుకొని 2024 జనవరి 16 మంగళవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ భక్తుడు గోనె రాములు మాట్లాడుతూ సుమారు 500 ఏళ్ళ పోరాటం తో కూడిన నిరీక్షణ,లక్షలమంది బలిదానాలు,త్రేతాయుగం నాటి రాముడిని ఈ కలియుగం తిరిగి ఆయన పాలించిన ప్రదేశంలో తీసుకురావడానికి జరిగిన సంఘర్షణ, వాటి ప్రతిఫలం అన్ని కలిసి అయోధ్యలో జరుపుకునే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి ప్రతి గల్లీలో కాషాయ జెండా ఎగురాలనే ఉద్దేశంతో ఈ జెండా వితరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు,వైస్ ఎంపిపి మహేశ్వర్ రావు ,బద్దం శ్రీనివాస్,కటుకం శివ తదితరులు పాల్గొన్నారు.

# కనుమ పండుగ గోపూజోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్,జనవరి 16(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోయ్యాడి మహిపాల్ రెడ్డి కి చెందిన శ్రీ కృష్ణ డైరీ ఫామ్ లో కనుమ పండుగ సంబరాలలో భాగంగా నిర్వహించిన పశు పూజోత్సవం కు ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో హాజరయ్యారు కనుమ విశిష్టత గురించి తెలుపుతూ రైతు పొలం దున్ని, విత్తనాలు విత్తి,పంటలు పండిచి వాటిని ఇంటికి చేర్చడంలో పశువుల ప్రాధాన్యత ఎక్కువ ఉంటుంది. అలాగే ఆవులు,ఎనుములు మొదలైన వాటి వల్ల పాడి కూడా రైతుకు మరొక ఆదాయ వనరుగా దోహదం చేస్తుంది. పశువుల పేడ పొలాలకు మంచి ఎరువుగా సహాయపడుతుంది. నిజానికి ఇలాంటి సేంద్రియ ఎరువులు ఉపయోగించి పండించే పంటల దిగుబడి ఆ ధాన్యాలు, కాయలు,పండ్ల యొక్క రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇలా అన్ని విధాలా రైతుకు పశువులకు మధ్య అనుబంధం ఎంతో దృఢమైనది. గ్రామాలలో కొందరు రైతులు పశువులను తమ ఇంటి కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసుకుంటారు కూడా. అలాంటి పశువులు సంవత్సరం అంతా తమకు ఎంతో సహాయంగా ఉంటున్నందుకు కృతజ్ఞత చెప్పుకునే పండుగగా ఈ కనుమ లేదా పశువుల పండుగలో అంతరార్థం. కనుమ పండుగ రోజు ఉదయాన్నే పశువులను శుభ్రంగా కడిగి(స్నానం చేయించి) వాటికి పసుపు కుంకుమ పెట్టి,



మెడలో గజ్జెల పట్టీ, కాళ్ళకు మువ్వలు వేస్తారు. పెన్సిల్ ను పదునుగా చెక్కినట్టు పశువుల కొమ్ములను పదును చేస్తారు. ఆ కొమ్ములకు రంగులు వేస్తారు. రంగురంగుల కాగితాలు,రిబ్బన్లు కొమ్ములకు అందంగా అలంకరిస్తారు. అలాగే పశువుల ఒంటిమీద అందడం బిళ్ళలతో తయారు చేసిన వస్త్రాలు వేస్తారు. ఇలా పశువుల కొమ్ముల నుండి వాటి తోకల వరకు అన్నిటినీ సృజనాత్మకత జోడించి ఆకర్షణగా రూపుదిద్దుతారు పంట కోసం కష్టపడే ఎడ్లను గోవులను పూజించే సంస్కృతి చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడి మహిపాల్ రెడ్డి,సనాజ ఎద్దండి దివాకర్ రెడ్డి సింధుజ,గోపి రాజారెడ్డి మాధవి,మండల అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు, గుఱ్ఱం మహేందర్ గౌడ్,ఎద్దండి భూమరెడ్డి,పొన్నం శ్రీకాంత్ గౌడ్,మహమ్మద్ షాకిర్,మున్ను,రాజీవ్,సాగర్,రాకేష్ నాయక్, అశోక్ జలపతి రెడ్డి,పరచ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు




జగిత్యాల ప్రతినిధి జనవరి 16 : సంక్రాంతి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకుని మహిళలు ఉదయాన్నే తమ ఇండ్ల ముందర ముగ్గులు వేసి నవధాన్యాలు, గొబ్బెమ్మ లతో వాకిళ్లను అలంకరించుకున్నారు. మహిళలు వేసిన ముగ్గులతో రోడ్లన్నీ రంగులమయం అయిపోయాయి. పట్టణానికి చెందిన ప్రముఖులు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీల ఇళ్ళకు చేరుకుని మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాలోని ప్రజలు తమ కుటుంబాలతో ప్రముఖ ఆలయాలతో పాటు ధర్మపురి, కొండగట్టు తో పాటు పొరుగు జిల్లాలోని ప్రసిద్ధ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో మంద భీంరెడ్డి





జగిత్యాల: ప్రతినిధి జనవరి16 స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ (ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సమావేశం) లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సోమవారం జురిక్ విమానాశ్రయానికి చేరిన సందర్భంగా స్విట్జర్లాండ్ లోని తెలుగు ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన వలస వ్యవహారాల విశ్లేషకులు, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. స్విట్జర్లాండ్ లోని జెనీవాలో లో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే గ్లోబల్ ఫోరం ఆన్ మైగ్రేషన్ అండ్ డెవలప్మెంట్ (వలసలు, అభివృద్ధి గురించి ప్రపంచ వేదిక) సదస్సులో తాను పాల్గొంటానని మంద భీంరెడ్డి తెలిపారు.

# పోగొట్టుకున్న మొబైళ్ల అప్పగింత




మెట్ పల్లి, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి) :రాఘవపేట గ్రామానికి చెందిన చక్రవర్తుల సంతోష్ , ముత్యంపేట చెందిన శ్రీనివాస్ అనే ఇద్దరి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి వారి మొబైల్ ఫోన్లు ట్రేస్ చేసి తిరిగి వారికి అప్పగించడం జరిగిందని మల్లాపూర్ ఎస్ఐ నవీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

# కైట్ ఫెస్టివల్ ను తిలకించిన బీఆర్ఎస్ నాయకుడు



రుద్రంగి, జనవరి 16,(ప్రజాకలం ప్రతినిధి) అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ మహానగరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మూడు రోజులపాటు జరిగిన అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూదరి శ్రీనివాస్ హైదరబాద్ వెళ్ళి తిలకించాడు. ఈ సందర్భముగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభించేలా ఫెస్టివల్ కనువిందు చేసాయన్నారు. పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగుర వేసి ఆకట్టుకున్నారని తెలిపారు. వీటితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను అక్కడి స్టాళ్లలో అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తుల అరెస్టు

రాయికల్,జనవరి 16(ప్రజాకలం ప్రతినిధి) మంగళవారం రోజున మధ్యాహ్నం 2 గంటలకునమ్మదగిన సమాచారం మేరకు భూపతిపూర్ క్రాస్ రోడ్‌వద్ద ఎస్సై అజయ్ తన సిబ్బందితోయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగారాయికల్‌మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ఎండి దిల్షాద్(23), కడార్ల మహేష్(19),పెద్దిరెడ్డి జయంత్(23), దొనిపాల సాయి భరద్వాజ్(21) మరియు ఒక మైనర్ మొత్తం ఐదుగురు వ్యక్తులను పట్టుకొనివారి వద్ద నుండి సుమారు రూ. 1,00,750విలువగల 4.03 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు మరియు రెండు బైక్ లను జప్తు చేయడం జరిగింది. నిందుతులు ఇటీవలనే ఆసిఫాబాద్ జిల్లా నుండి గంజాయిని తీసుకుని రావడం జరిగింది. నిందితులు ఐదుగురు పై ఎస్సై అజయ్ కేసు నమోదు చేసిన అనంతరం, దర్యాప్తు అధికారి అయిన జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది. నిందితులను చాక చక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ సాగర్,సంతోష్ ప్రశాంత్ లను సీఐ అభినందించారు.



ప్రజాకలం
బుధవారం, జనవరి 17, 2024

# సీలో సంక్షోభం

ఎర్ర సముద్రం ప్రభావం.. భారతీయ వర్తక, వాణిజ్యంపై గట్టిగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈ 2023-24లో 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి.అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటిక భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఇక గత నెల ప్రథమార్థంతో పోల్చితే ఇప్పుడు ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తుచేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది. వారం రోజుల్లో... భారతీయ సిబ్బందితో కూడిన రెండు వాణిజ్య నౌకలు మన దేశానికి వస్తూ, దాడికి గురవడం మన సముద్ర వర్తకం భద్రతపై ప్రశ్నలు రేపింది. పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైళ్ళ దూరం నుంచి 21 మంది భారతీయ సిబ్బందితో కూడిన ఎమ్వీ చెమ్ ప్లూటోపై డిసెంబర్ 23న డ్రోన్ దాడి జరిగింది. అప్రమత్తమైన భారత నౌకాదళం, భారత తటరక్షక దళం సదరు వర్తక నౌకకు రక్షణగా నిలిచాయి. తర్వాత కొద్ది గంటలకే... పాతిక మంది భారతీయ సిబ్బందితో కూడిన వాణిజ్య క్రూడాయిల్ ట్యాంకర్ ఎమ్వీ సాయిబాబాపై ఎర్రసముద్రం దక్షిణ ప్రాంతంలో డ్రోన్ దాడి జరిగింది. దీంతో,నౌకాదళం గస్తీ పెంచింది.దాడులు జరిపిన ముష్కరులు సముద్ర గర్భంలో దాగివున్నా సరే, వెతికి పట్టుకొని, కఠిన చర్యలు తీసుకుంటామంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. లెక్కలు తీస్తే... నవంబర్ 19 నుంచి ఇప్పటికి ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై 30 డ్రోన్ దాడులు, సముద్రపు దొంగల దాడులు జరిగాయి. అంటే, దాదాపు రోజుకో దాడి. ఈ 30 దాడుల్లో సగం ప్రపంచంలోనే అతి రద్దీగా ఉండే సముద్ర వర్తక మార్గంలో ఎర్ర సముద్రంలో జరిగినవే. ఇది ఆందోళనకరం. తాజాగా ఎమ్వీ చెమ్ ప్లూటోపై జరిగిన దాడి తాలూకు శిథిలాలను సేకరించి, దాడి తీరుతెన్నులను కనిపెట్టే ప్రయత్నం సాగుతోంది. దాడి మరో నౌకపై నుంచి చేశారా, లేక తీర ప్రాంతం నుంచి జరిగిందా లాంటి అంశాలను నిర్ధారణ చేసే పనిలో ఇండియన్ నేవీ నిమగ్నమైంది. ఒకపక్క గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంతో ఉద్రిక్తతలు పెరగగా, అదే సమయంలో వాణిజ్య నౌకలపై ఇలా డ్రోన్ దాడులు జరగడం యాదృచ్ఛికమేమీ కాదు.అక్కడి యుద్ధం తాలూకు ప్రభావం ఇక్కడకు విస్తరించింది. యెమెన్‌లో అధిక ప్రాంతాలను తమ నియంత్రణలో పెట్టుకున్న హౌథీ రెబల్స్ నవంబర్ మధ్య నుంచి ఎర్ర సముద్రంలో వెళుతున్న నౌకలపై డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తున్నారు. గాజా లోని హమాస్‌కు సంఘీభావంగా రెబల్స్ ఈ దాడులు చేస్తున్నారు. ఇజ్రాయెల్‌తో స్పష్టమైన సంబంధం లేని నౌకలపైనా ఈ దాడులు సాగడం గమనార్హం. వీరికి ఇరాన్ అండదండలున్నట్టు కథనం. దాడులకు బాధ్యత తమదేనంటూ ఈ యెమెనీ రెబల్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే, ఎమ్వీ సాయిబాబాపై హౌథీలు దాడి జరిపారనీ, ఎమ్వీ చెమ్‌ప్లూటోపై ఇరాన్ నుంచి డ్రోన్‌ను ప్రయో గించారనీ అమెరికా కేంద్ర కమాండ్ సమాచారం. దాడులకు ఎర్ర సముద్రాన్ని ఎంచుకోవడంలో ముష్కరులకు పెద్ద వ్యూహం ఉంది. ప్రపంచ నౌకా రవాణాలో 30 శాతం, వ్యాపారంలో 12 శాతం, సముద్రజలాలపై పెట్రోలియమ్ వాణిజ్యంలో 10 శాతం మధ్యధరా ప్రాంతాన్ని హిందూ మహాసముద్రంతో కలిపే ఎర్ర సముద్రం మీదుగానే జరుగుతాయిదాడుల వల్ల నౌకలు రూటు మార్చి, ఒకప్పటిలా గుడ్‌హోప్ అగ్రం చుట్టూ తిరిగిరావాలి. దూరం, దరిమిలా ప్రయాణకాలం పెరిగే ఈ సుదీర్ఘయానం వల్ల చమురు, దిగుమతుల ధరలు గణనీయంగా పెరుగుతాయి. పశ్చిమాసియా నుంచి వచ్చే చమురు మరింత ప్రియమవుతుంది. చమురు సరఫరాలకు ప్రధానంగా ఆ ప్రాంతంపై ఆధారపడే భారత్‌కు ఇది దెబ్బ. ఇజ్రాయెల్ ? హమాస్ పోరు ప్రారంభమైనప్పటి నుంచి ముడి చమురు ధరలు అంతకంతకూ పెరగడమే అందుకు నిదర్శనం.అమెరికా, ఇజ్రాయెల్‌లను సైద్ధాంతికంగా వ్యతిరేకించే హౌథీల దాడుల దెబ్బకు ఎర్ర సముద్రం ఇప్పుడు యుద్ధ క్షేత్రమైపోయింది. గాజాకు మానవతా సాయం అందేవరకు ప్రపంచ సరఫరా వ్యవస్థలకు అవరోధాలు కల్పించాలన్న వారి ఆలోచన ఫలిస్తోంది. దీన్ని ప్రతిఘటించి, ముష్కరుల దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా గత వారం 'ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్' పేర బహుళ దేశీయ నౌకా దళాన్ని ప్రారంభించింది. అగ్రరాజ్య సారథ్యంలోని ఈ బలగంలో పలు దేశాలు చేరలేదు. సూయజ్ కాలువ ద్వారా వర్తకం తగ్గినందు వల్ల భారీగా నష్టపోయే ఈజిప్ట్ ఇంతవరకు హౌథీల దుశ్చర్యలను ఖండించలేదు. చివరకు యెమెనీ గ్రూపుతో శాంతి ప్రక్రియ చర్చలు సాగిస్తున్న సౌదీ అరేబియా సైతం అమెరికా సారథ్య నౌకాబలగాన్ని సమర్థించలేదు. ఉత్తరాన హిమాలయాలు, పశ్చిమాన శత్రుత్వం వహించే పాకిస్తాన్ ఉన్నందున, మిగిలిన దిక్కుల్లో వాణిజ్యానికి సంబంధించి ఆచరణలో భారత్ ద్వీపదేశమే. అందుకే, మనకు సముద్ర వర్తకం కీలకం. మన దేశ వాణిజ్య పరిమాణంలో 98 శాతం, విలువలో 68 శాతం సముద్ర మార్గాల్లోనే సాగుతాయి. దానికి తగ్గట్టే హిందూ మహాసముద్ర ప్రాంతానికి కావలి పాత్రను భారత్ పోషిస్తోంది. వాణిజ్యం పెరగాలంటే, మిత్రదేశాలతో కలసి ఈ సముద్ర మార్గాలను సురక్షితంగా ఉంచాలి. ఆ పనే భారత్ చేస్తోంది.ఇజ్రాయెల్ ? గాజా యుద్ధంలో సమదూరం పాటిస్తూ వచ్చిన మనకు తాజా పరిస్థితులు కొత్త బరువ నెత్తిన పెట్టాయి. సోమాలీ సముద్ర దొంగల్ని నిరోధించేందుకు ఈ సరికే గస్తీ సాగిస్తున్న భారత్, ఇకపై వాణిజ్య నౌకల్ని భద్రంగా ఎర్ర సముద్రం దాటించే పని తప్పదు. ఒకవేళ దాడులు సాగితే, అది మరో యుద్ధభేరి అవుతుంది. అందుకే, ఈ సమస్యలన్నిటికీ అసలు పరిష్కారం గాజాలో యుద్ధానికి తెర పడడం, శాంతి నెలకొనడమే!

# వైసీపీలో నాల్గవ లిస్ట్ టెన్షన్

విజయవాడ, జనవరి 16: 24 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వైసీపీ హిట్ లిస్ట్ ఇప్పుడు ఉమ్మడి సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పుట్టిస్తోంది. 2019 ఎన్నికల్లో కుప్పం మినహా జిల్లా అంతటా వైసీపీ జెండాను ఎగరవేసిన అధికార పార్టీ, ఇప్పుడు వై నాట్ 175 అంటోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సర్వేలు, సామాజిక సమీకరణలు, బలాబలాలు పరిగణలోకి తీసుకుంటోంది వైసీపీ అధిష్టానం. ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసిన వైసీపీ హై కమాండ్ నాలుగో లిస్ట్ పై కసరత్తు ప్రారంభించింది.వైసీపీ మూడో విడత జాబితా విడుదలతో కొన్ని నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం తెలిపోగా, మిగతా స్థానాల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ కొనసాగుతోంది. తిరుపతి పార్లమెంట్ తో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సత్యవేడు మదనపల్లి చిత్తూరు పూతలపట్టు నియోజకవర్గాలపై వైసీపీ అధిష్టానం క్లారిటీ ఇచ్చేసింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తిని సత్యవేడు రిజర్వ్‌డ్ అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించిన వైసీపీ అధిష్టానం సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఇక చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును తప్పించి విజయానంద రెడ్డికి, మదనపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే నవాజ్ భాషను తప్పించి నిషార్ అహ్మద్ కు, పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబును తప్పించి డాక్టర్ సునీల్ కుమార్ ను వైసీపీ అధిష్టానం సమన్వయకర్తలుగా చేసిందిఇక మిగతా నియోజకవర్గాలపై క్లారిటీ ఇవ్వని వైసీపీ అధిష్టానం సిట్టింగుల్లో టెన్షన్ పుట్టిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేల్లో వైసీపీ నెక్స్ట్ జాబితా కలవర పెట్టిస్తోంది. పుంగనూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డి, ఇక ఇప్పటికే ప్రకటించిన కుప్పం స్థానాలు మినహా అన్నిచోట్లా వైసీపీ ఎమ్మెల్యేల్లో గందరగోళం నెలకొంది. కుప్పం సమన్వయకర్తగా ఉన్న ఎమ్మెల్సీ భరత్‌కు ఏ డోకా లేకపోగా, ఇప్పటికే తిరుపతి సమన్వయకర్తగా భూమన అభినయ్, చంద్రగిరి సమన్వయకర్తగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్లను ప్రకటించిన అధిష్ఠానం, మిగతా వారిపై ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో పేర్లను ప్రకటించేంతవరకు ఎమ్మెల్యేలు, మంత్రుల్లో టెన్షన్ వీడేలా లేదు.సిట్టింగ్ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, వెంకటే గౌడ, బియ్యపు మధుసూదన్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తోపాటు మంత్రులు ఆర్కే రోజా, నారాయణ స్వామి టికెట్ల విషయంలోనూ అయోమయం నెలకొంది. వైసీపీ రెండు రోజుల క్రితం విడుదల చేసిన మూడో జాబితాలో శ్రీకాళహస్తి సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి పేరు ఉంటుందని భావించినా జాబితాలో మాత్రం కనిపించలేదు. ఇక పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ విషయంలో మార్పులు ఉండకపోవచ్చన్న ప్రచారం జరుగుతున్నా వాళ్లని కంటిన్యూ చేస్తున్నట్లు వైసీపీ హై కమాండ్ ప్రకటన చేస్తే తప్ప టెన్షన్ వీడేటట్లు లేదు.మంత్రి ఆర్కే రోజా కూడా మూడోసారి పోటీకి వైసీపీ అధిష్టానం ఛాన్స్ ఇచ్చేలా కనిపిస్తుండగా, గంగాధర నెల్లూరు సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి విషయం ఇంకా దోబూచులాడుతూనే ఉంది. స్వామికి టికెట్ ఇవ్వద్దని ఆయన వ్యతిరేకవర్గం గట్టిగా పట్టుబడుతుండడంతో వైసీపీ పునరాలోచిస్తోంది. స్వామిని చిత్తూరు ఎంపీగా పంపాలా లేక నారాయణస్వామి కూతురు కృపాలక్ష్మిని గంగాధర నెల్లూరు సమన్వయకర్తను చేయాలా అన్నదానిపై కసరత్తు చేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొందరి పనితీరు బాగా లేదన్న సర్వేలు, సామాజిక సమీకరణలు, క్యాడర్‌లో ఉన్న వ్యతిరేకతలను పరిగణలోకి తీసుకొని ఎక్సర్సైజ్ చేస్తున్న వైసీపీ హై కమాండ్ నో లాబింగ్ అన్నట్లు వ్యవహరిస్తుండడం సిట్టింగ్ లను కలవర పెట్టిస్తోంది. దీంతో ఎడతెగని పంచాయితీ కొనసాగుతోంది. వైసీపీ విడుదల చేసే 4వ జాబితాలో కొత్త ముఖాలు తెర మీదికి వస్తాయా లేక ఉన్న వాళ్ళకే ఛాన్స్ దక్కుతుందా అన్న విషయం తేలిపోనుండగా కట్టలు తెంచే ఉత్కంఠ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పెంచుతోంది.

వేటు తప్పదా సంక్రాంతి తర్వాత పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది వైసీపీ అధిష్ఠానం. ఈ నెల 17న లేదా 18న నాలుగో జాబితాను రిలీజ్ చేసే అవకాశం ఉంది. సర్వేల నివేదికల ద్వారా మరో 8 నియోజకవర్గాల్లో మార్పులు చేస్తూ నాలుగో జాబితాను రిలీజ్ చేయబోతున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మార్కాపూరం (నాగార్జున రెడ్డి), గిద్దలూరు(అన్నా రాంబాబు), తిరువూరు(రక్షణ నిధి), గంగాధర నెల్లూరు(నారాయణ స్వామి), యలమంచిలి(కన్నా బాబు రాజు), నాళ్లూరుపేట(నంజీవయ్య), నందికొట్కూరు(తొగూరు ఆర్థర్), సింగనమల(జొన్నలగడ్డ పద్మావతి) నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మార్చబోతున్నట్లు గా తెలుస్తోంది.మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి కాకుండా జంకె వెంకట రెడ్డికి టికెట్ ఇవ్వాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. తిరువూరులో రక్షణ నిధిని కాదని టీడీపీ నుంచి చేరిన స్వామి దాస్ కు టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యలమంచిలిలో కన్నబాబు రాజును తప్పించి గుడివాడ అమర్నాథ్ ను బరిలో దింపే ఛాన్స్ ఉంది. ఇదే చివరి జాబితా అని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. మిగిలిన వారంతా యధావిధిగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.వైసీపీ ఇంఛార్జీల మార్పునకు సంబంధించి కసరత్తు దాదాపుగా కొలిక్కి వచ్చింది. దాదాపు 60 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి మార్పులు చేర్పులు చేయాలని జగన్ నిర్ణయించారు. ఆ దిశగా 50 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి మార్పులు చేర్పులు ప్రకటించారు. మరో 8 స్థానాల్లో మార్పులకు సంబంధించి ప్రకటన సంక్రాంతి తర్వాత అంటే ఈ నెల 17న లేదా 18వ తేదీన ఉండబోతోందని సమాచారం. ఆ నియోజకవర్గాల ఇంఛార్జీలు, ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలతోనూ సంప్రదింపులు చేశారు జగన్. కొత్త వాళ్లు ఎవరు వస్తారు అనే క్లారిటీతో వైసీపీ అధిష్ఠానం ఉంది. ఇన్ని రోజులు పక్కన పెడుతూ వచ్చిన ప్రధానమైన నియోజకవర్గాలకు సంబంధించి క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది.

× మార్కాపురం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నాగార్జున రెడ్డిని తప్పించి జంకె వెంకటరెడ్డికి అవకాశం ఇవ్వనున్నారు. జంకె వెంకట రెడ్డి 2014 ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో మారిన సమీకరణాల నేపథ్యంలో సీఎం జగన్ వెంకటరెడ్డిని పక్కన పెట్టారు. ఇప్పుడు మరోసారి ఆయనకు టికెట్ ఇవ్వనున్నారు. × గిద్దలూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు ఉన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేయడం లేదు, రాజకీయాల్లో ఉండటం లేదు అని ఇప్పటికే ఆయన ప్రకటించారు. పార్టీ కోసం పని చేస్తాను తప్ప ఎన్నికల రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నా అని చెప్పారు. కాగా గిద్దలూరు స్థానం హాట్ టాపిక్ గా మారింది. సీనియర్ నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి తన వర్గానికి చెందిన వ్యక్తికే గిద్దలూరు టికెట్ ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. గిద్దలూరికి ఎవరిని తీసుకొస్తారు అనేది హాట్ టాపిక్ అయ్యింది. దర్శి ఎమ్మెల్యేగా ఉన్న మద్దిశెట్టి వేణుగోపాల్ ని ఇప్పటికే అక్కడి నుంచి తప్పించారు. ఆయనను గిద్దలూరుకి పంపిస్తారా? లేదంటే.. సిద్దా రాఘవయ్య కుమారుడికి అవకాశం ఇస్తారా? లేక బాలినేని శ్రీనివాస్ రెడ్డి సూచించిన వ్యక్తికే గిద్దలూరు టికెట్ ఇస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

× కృష్ణా జిల్లా తిరువూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే రక్షణ నిధిని తప్పించనున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన పార్టీ కార్యక్రమాలకు, అధినాయకత్వానికి దూరంగా ఉన్నారు. 4 రోజుల క్రితం టీడీపీ నుంచి వైసీపీలో చేరిన స్వామి దాస్ కు తిరువూరు టికెట్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. స్వామి దాస్ కేశినేని నాని వర్గీయుడు.

× గంగాధర నెల్లూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే నారాయణ స్వామి. డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రి. ఆయన స్థానంలో ఆయన కూతురు కృపాలక్ష్మికి టికెట్ ఇచ్చే ఛాన్స్.

× యలమంచిలి.. అనకాపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గుడివాడ అమర్నాథ్ కి యలమంచిలి టికెట్ ఇచ్చే ఛాన్స్.

× సూళ్లూరుపేట.. సిట్టింగ్ ఎమ్మెల్యే నంజీవయ్య.. ఆయనను మార్చబోతున్నారు. కొత్త వారికి అవకాశం.

× నందికొట్కూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్.. ఆయనను తప్పించబోతున్నారు.. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డితో విభేదాలు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఎవరి పేరు చెబితే వారికే టికెట్ ఇచ్చే అవకాశం. నందికొట్కూరు ఎమ్మెల్యేగా ఆర్థర్ ఉన్నప్పటికీ.. ఆ నియోజకవర్గ ఇంఛార్జిగా బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఉన్నారు. ఆయన వర్గానికి చెందిన వారికే టికెట్ ఇచ్చే అవకాశం.

× శింగనమల.. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.. టికెట్ లేదని చెప్పేసిన జగన్.. కొత్త వారికి టికెట్ ఇచ్చే అవకాశం

# రుణమాఫీ పై ప్లాన్ ఏ, ప్లాన్ బీ

**హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):**

రైతు రుణమాఫీ ఎలా చేయాలనే దానిపై రేవంత్ సర్కార్ తర్జనభర్జన పడుతోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరి సింగిల్ స్ట్రోక్‌లో రుణమాఫి చేయడమా? లేక రైతుల అప్పులకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వడమా అనే దానిపై కసరత్తు మొదలు పెట్టింది. ఏదిఏమైనా సరే ఎన్నికలకు ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందననే పట్టుదలతో ఉన్నారు రేవంత్. రుణమాఫీ అమలు కోసం సర్కార్ ముందున్న ఆప్షన్స్ ఏంటనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులైంది. ఇప్పటికే ప్రజా పాలనలో ఐదు గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో రుణమాఫీ కోసం సైతం రైతులు భారీగా దరఖాస్తు చేసుకున్నారని సమాచారం. రుణమాఫీ కోసం వచ్చిన దరఖాస్తులను షార్ట్ లిస్టు చేస్తున్న రేవంత్ సర్కార్ రుణమాఫీ అమలుపై ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తామని హామీ ఇచ్చింది. దీన్ని అమలు చేయాలంటే.. దాదాపు 30 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు అవసరమని అధికారుల అంచనా. దీంతో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు.

రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే బ్యాంకర్లతో మాట్లాడారని తెలిసింది. ఒకేసారి మొత్తం రుణమాఫీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనికోసం.. రెండు ఆప్షన్లు ఆలోచనలో ఉన్నట్లు టాక్. ఒకటి.. గతంలో వైఎస్ఆర్ హయాంలో చేసినట్టు ఒకే విడతలో రుణమాఫీ చేయడం. ఇలా చేయాలంటే ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ పేరు మీద రుణం తీసుకోవాలి. గతంలో కేసీఆర్ సర్కార్.. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి.. బ్యాంకుల నుంచి ఇలాగే రుణాలు తీసుకుంది. ఇదే ఫార్ములాను రుణమాఫీ కోసం అమలు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.అయితే.. బ్యాంకులు అప్పులు ఇచ్చే ముందు.. తిరిగి ఎలా తీరుస్తారని అడుగుతాయి. రుణమాఫీ చేస్తే రైతుల నుంచి తిరిగి వసూలు చేసే పరిస్థితి ఉండదు. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సెస్‌ల రూపంలో నగదును రుణమాఫి కార్పొరేషన్‌కు ఇవ్వనుంది. ఇలా చేస్తే బ్యాంకులు కూడా సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది.

ఇలా రుణం పుడితే 30 వేల కోట్ల రూపాయలను నాలుగేళ్ళల్లో ఈఎంఐల రూపంలో ప్రభుత్వం చెల్లించేలా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తుందని సమాచారం. దీంతో ఏకకాలంలో రుణమాఫీ చేయడం ఈజీ అవుతుంది. గతంలో ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రుణమాఫీ కోసం రైతు సాధికార సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా రుణమాఫీ చేసిన అనుభవాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది.

ఒకవేళ 30 వేల కోట్ల అప్పు ఏకకాలంలో పుట్టకపోతే అప్పుడు ప్లాన్ బి ని రెడీ చేస్తోందని సమాచారంఇక, గత కేసీఆర్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చింది. అయితే అది సకాలంలో చేయకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి, రుణమాఫీపై బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చి విడతల వారిగా రుణమాఫీ చేసింది. మొత్తం లక్ష రుణమాఫీకి సంబంధించి19 వేల కోట్లు ఉండగా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు 13 వేల కోట్ల వరకు రుణమాఫీ జరిగింది. ఎస్.ఎల్.బీ.సి. ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేయనందుకు బ్యాంకులు.. ఇష్టారీతిగా రుణమాఫీ చేశాయి. ఒక్కో బ్యాంక్ ఒక్కో తీరున 25 వేల నుంచి 80 వేల వరకు రుణమాఫీ చేశాయి. దీంతో రుణమాఫీ పూర్తి కాకపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకతను మూటగట్టుకుంది. అదే సమయంలో రైతులపై కొంత వడ్డీ భారం కూడా పడింది. పాత అప్పు తీరకపోవడం వల్ల కొత్త రుణాలు పుట్టకపోవడం వంటి గడ్డుపరిస్థితిని రైతులు ఎదుర్కోవాల్సి వచ్చిందిమరోసారి గ్యారంటీ ద్వారా రుణమాఫీ చేయాల్సిన పరిస్థితే వస్తే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా ముందుకు వెళ్లాలని పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తుందట రేవంత్ సర్కార్. రుణమాఫీ మొత్తం అయ్యే వరకు.. వడ్డీని సైతం బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందనే గ్యారంటీ కూడా ఇవ్వనుందని సమాచారం. అదే సమయంలో 2 లక్షల వరకు ఉన్నరైతు రుణం బాధ్యత ప్రభుత్వానిదే కాబట్టి.. కొత్త అప్పులకు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఆర్బీఐ తోనూ.. కేంద్రంతోనూ చర్చించేందుకు ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ ఓటమికి.. కాంగ్రెస్ గెలుపులో కీలకంగా పని చేసిన రైతు రుణమాఫీకి ఇప్పుడు సీఎం రేవంత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేసి.. తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా ముద్ర వేయించుకోవాలన్న యోచనలో ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఫిబ్రవరి 17 నుంచి జనాల్లోకి కేసీఆర్

**హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):**

మరోవైపు, కేసీఆర్ తన పుట్టిన రోజైన ఫిబ్రవరి 17న మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజే హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు రానున్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ఆత్మ స్థైర్యం నింపేలా జనంలోకి ఆ రోజు రావాలని ఆయన భావిస్తున్నారు. ఈ మేరకు పార్టీ వర్గాలు, నేతలు, ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. గజ్వేల్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్.. వచ్చే నెల 20 తర్వాత నియోజకవర్గ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇకపై రెగ్యులర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కేడర్ కు అందుబాటులో ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. తొలి పర్యటనలో నియోజకవర్గ ప్రజలకు.. తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలపడం సహా స్థానికంగా అభివృద్ధి పనులపైనా అధికారులతో చర్చించనున్నారని సమాచారం. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా.. క్షేత్ర స్థాయిలో భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తోంది. జంట నగరాల్లో భారీ హోర్డింగులు, ఫ్లెక్సీలు కట్టేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ తొలిసారిగా జనంలోకి వస్తారని భావిస్తోన్న తరుణంలో ఆ మేరకు ఘన స్వాగతం పలికేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.ఇక తెలంగాణ భవన్ వేదికగానే పార్టీ కార్యకలాపాలు నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇక్కడే లోక్ సభ అభ్యర్థుల ఎంపిక, పార్టీ కార్యాలయంలోనే నాయకులు, కేడర్ తో వరుస భేటీలో నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాలపై ప్రణాళికలు రచించనున్నట్లు సమాచారం. ఈ నెల 22న పార్టీ లోక్ సభ సన్నాహక సమావేశాలు ముగియనుండగా.. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలోనూ ఇలానే మీటింగ్స్ జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల టైంలోనే వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు అనేకమార్లు తేదీలు ప్రకటించినా.. అనేక కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడే లోపే అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

ఎరువులు పంపించండి

తుంటి మార్పిడి సర్జరీ అనంతరం కోలుకుంటున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవసాయంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మరో 10 రోజుల్లో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో వ్యవసాయ పనులు చేసేందుకు సిద్ధమయ్యారు.

ఈ క్రమంలో సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం వంటిమామిడిలోని ఎరువుల షాప్ యజమానికి ఫోన్ చేశారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు పంపించాలని సూచించారు. అయితే, నిజంగా కేసీఆరే తనకు ఫోన్ చేశారా.? అనే అనుమానం షాపు యజమానికి కలిగింది. తర్వాత తేరుకుని కేసీఆర్ మాటలు వినపడడంతో షాక్ అయ్యాడు.

# బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీ స్థానం ఖరారు

### - హర్షం వ్యక్తం చేసిన ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు నిట్టూరు సతీష్



కాల్వ శ్రీరాంపూర్,జనవరి16: (ప్రజా కలం ప్రతినిధి)ఎన్ ఎస్ యు ఐ.రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ పోరాటం ఫలించింది.ఎన్నో పోరాటాలు జైలు జీవితం అనంతరం ఆయన శాసనమండలిలో అడుగుపెట్టనున్నారు. వైద్య విద్యను అభ్యసించి రాజకీయా ల్లోకి వచ్చారు.ఆయన అమ్మమ్మ వాళ్ళ సస్థలం కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామం. ఆయనపై ఇప్పటివరకు సుమారు 70 కేసులు ఉన్నప్పటికీ విద్యార్థులు నిరుద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ స్థానం ఖరారు చేసింది.బల్మూరి వెంకట్ కి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ స్థానం ఖరారు చేయడం పట్ల ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ హర్షం వ్యక్తం చేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

### - కమీషనరుకు హిందూవాహిని వినతి



పెద్దపల్లి,జనవరి16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)వీరోచిత పోరాటాలతో యువతలో ధీరత్వాన్ని నింపిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకర్ సాయి కుమార్ జిల్లా మునిసిపల్ కమీషనరును కోరారు.ఈ మేరకు మంగళవారం వినతిపత్రాన్ని మునిసిపల్ కమీషనరు ఆకుల వెంకటేషుకు అందించారు. అనంతరం సాయి మాట్లాడుతూ ఇస్లాం రాజులు భారత దేశంపై దండెత్తి హిందువులను ఊచకోత కోస్తూ,హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్న సమయంలో తల్లి జిజియాభాయి ఆదేశాల మేరకు ధర్మ సంస్థాపన కొరకు మొఘల్ రాజులను మట్టికరిపించిన యోధుడని కొనియాడారు.అలాంటి వీరుని విగ్రహం ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు.చాలాకాలంగా స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ఫలితం ఉండటం లేదని అన్నారు.అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కమీషనరును కోరారు.ఆయన వెంట హిందు వాహిని పెద్దపల్లి నగర సంయోజక్ పూసాల శ్యాంసుందర్ ,వెంకట సాయి, రాకేష్, పవన్, తదితరులు ఉన్నారు.

# న్యాయ్ యాత్ర ద్వారా పలు అంశాలపై కాంగ్రెస్ దృష్టి

### మోడెం ఎల్లాగౌడ్ యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ తెలంగాణ స్టేట్



జనవరి 16,నర్సంపేట : భారత్ జోడో న్యాయ్ యాత్రతో దేశంలోని ప్రాథమిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారిస్తుందని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతమైనట్లు గానే భారత్ జూడో న్యాయ్ యాత్ర కూడా విజయవంతం అవుతుందని, రానున్న రోజులలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి: సర్పంచ్ పరికపల్లి

వైరా జనవరి 16 (ప్రజాకలం న్యూస్) కొణిజర్ల మండలం పెద్ద గోపథి గ్రామ పంచాయితీలో తలసేమియ వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్త దాన శిబిరాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్ద మునగాల సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను హాజరై ప్రారబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, రక్త దానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్ని దానాల కన్న రక్త దానం మిన్న అని పొంగులేటి శ్రినన్న ఇన్స్పిరేషన్ తో సేవాకార్యక్రమాలు చేస్తున్న రంజిత్ సేవ కార్యక్రమాల్లో చురుకుగా వుంటాడని శ్రీసన్నకు వీరాభిమాని రంజిత్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిబిరంలో 70 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉటుకూరి రంజిత్ దొడ్డ బాబు, నరేంద్ర నాయుడు, పపగంటి చిన్నబాబు, నున్న సత్యనారాయణ, నాగేశ్వరరావు బండి నాగేశ్వరావు, బొడ్డు నారసింహరావు, నక్క కిషోర్, దుంపల కిషోర్, దేవర కొండలు తదితరలు పాల్గొన్నారు.



# మధిర క్యాంపు కార్యాలయానికి పోటేత్తిన అభిమానులు

### సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ సమస్యలు విన్నవించిన ప్రజలు
### పింఛన్ ఇప్పించాలని మొర పెట్టుకున్న మస్తాన్ బి షేక్ కుటుంబ సభ్యులు
### రాష్ట్రస్థాయి క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





మధిర జనవరి 16( ప్రజా కలం న్యూస్) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కనుమ పండుగ రోజున కలిసి శుభాకాంక్షలు చెప్పడానికి ఖమ్మం జిల్లా ఉమ్మడి వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, భట్టి విక్రమార్క అభిమానులు, ఆయా పార్టీల నాయకులు, జిల్లా అధికార యంత్రాంగం మంగళవారం పెద్ద ఎత్తున మధిరకు కదిలి వచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సందర్శకుల రాకతో సంక్రాంతి సందడి కిటకిటలాడింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించడానికి పార్టీ శ్రేణులు పోటీపడ్డారు. డిప్యూటీ సీఎంతో సెల్ఫీ దిగడానికి యువకులు ఎగబడ్డారు. ఇదిలా ఉండగా వ్యక్తిగత, సామూహిక సమస్యలపై పెద్ద ఎత్తున వినతి పత్రాలు అందజేశారు. కాజీపురం గ్రామానికి చెందిన వికలాంగురాలు మస్తాన్ బి షేక్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు పింఛన్ రావడంలేదని కుటుంబ సభ్యులు ఆమెను చేతుల మీద తీసుకువచ్చి భట్టి విక్రమార్కకు చూపించి ఆవేదనను వెలిబుచ్చారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి చేయూత పథకంలో భాగంగా పింఛన్ అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు.

**క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి, పూణేలో జరిగిన 67వ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థునిలను మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించారు. మహబూబాబాద్ రీజినల్ పరిధిలోని విద్యార్థులు పి నోయల్, సాయి సిరాజ్, నిజల్ రాబిన్, కే శ్రీమాన్, గౌతమ్, విద్యార్థినిలు అక్షయ రెడ్డి, శ్రీవిద్య, రోధాగ్రేస్, ముసరత్ తబసోన్ లు స్వాష్, బ్యాడ్మింటన్ ఆటలో రాష్ట్ర స్థాయిలో గెలుపొంది ప్రథమ, స్థాయిలో గోల్డ్, ద్వితీయ స్థాయిలో సిల్వర్ మెడల్స్ ను సాధించారు. నేషనల్ గేమ్ లో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలైన క్రీడాకారులను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య తదితరులు ఉన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధితో అవస్థ

### నిత్యావసర సరుకులు అందించిన లైన్స్ క్లబ్ - దాతల కోసం ఎదురుచూపు




వైరా జనవరి 16 (ప్రజాకలం న్యూస్) : దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చులకు సైతం సరియైన సంపాదనలేక అనారోగ్యంతో ఉద్యోగం చేయలేక బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ వైరా ద్వారా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొమ్ము నాగేశ్వరరావు గత కొంతకాలంగా ఆపరేషన్ చేయించుకుని ఇంకా చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని లయన్స్ క్లబ్ వైరా సభ్యులు గద్దె నీరజ వారి పుట్టినరోజు నాడు ప్రకటించిన విధంగా మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు వేడి నీళ్ల ఫ్లాస్క్ ను క్లబ్ యొక్క సహకారంతో ఆర్థిక సహకారాన్ని అందజేశారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఇంకా వారికి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ, తాటిపూడి ఫీల్డ్ అసిస్టెంట్ సంపసాల మల్లీశ్వరి కృష్ణ మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గురుస్వామి పెనుగొండ రిసీవర్ష సుజాత తదితరులు పాల్గొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

### క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

కల్వకుర్తి,జనవరి 17, (ప్రజా కలం)

నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెల్జాల్ ప్రీమియర్ లీగ్ 10 వ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మ్యాచ్ విన్నర్స్ కి మొదటి బహుమతి 10,,000 (పదివేల రూపాయలు) అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెల్జాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులకు అందరికీ శుభాకాంక్షలు క్రీడలతో మానసిక ఉల్లాసం ,స్నేహ బంధాలు ఏర్పడతాయని వారు అన్నారు. క్రీడాకారులు మీరు అడిగిన విధంగా మీ కోరిక మేరకు వచ్చే సంవత్సరం వరకు మన క్రికెట్ గ్రౌండ్ లెవలింగ్ పూర్తి చేసి చుట్టూ ట్రాక్ లైన్ ఏర్పాటు చేస్తానని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ అబ్బాస్, జిల్లా కోఆప్షన్ బుజ్జు బర్ రెహమాన్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కున రవి, ఉప్ప సర్పంచ్ అజిజ్,ఎంపీటీసీ అంబాజి, ప్రకాష్, శ్రీనివాస్,రిపోటర్ విష్ణువర్ధన్ ,వానరసి వెంకటేష్, సాయి కుమార్,అవినాష్,గోపాల్ కృష్ణ,కయ్యుమ్, వార్డు సభ్యులు విజయ్ కుమార్,శ్రీరామ్,యాదయ్య, పెంటయ్య గౌడ్ , నాయకులు , రిఫ్,సుధాకర్, రాఘవేందర్, విజయ్,శేఖర్, శ్రీను, రషీద్,,శ్రీశైలం, రాము,లింగం,కృష్ణ,సుల్తాన్ క్రీడాకారులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



పాలేరు జనవరి 16(ప్రజా కలం న్యూస్) : పాలేరు మంగళవారం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# డాక్టర్ మట్టా దయానంద్ ని కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



తల్లాడ జనవరి 16( ప్రజా కలం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం సత్తుపల్లిలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వద్దే రామారావు, మారెళ్ళ మల్లికార్జునరావు, పైడిపల్లి రవి, అన్నారుగూడెంలో మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, బస్వాపురం మాజీ సర్పంచ్ షేక్. మైబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్జా మైబు, పగడాల లచ్చిరెడ్డి, పొన్నం కృష్ణయ్య, నరసింహారావు, బండి బాలశౌరి, సూదా నరసింహారావు(పులుసు), రంగంబంజర నర్సింహరావు, కొమ్మూరి వెంకటి, బండి రాజా రావు, నరుకుళ్ళ శ్రీను,తదితరులు ఉన్నారు.

# కలకొడిమ గ్రామంలో అయోధ్య అక్షింతలు పంపిణీ..

తల్లాడ జనవరి 16 (ప్రజాకలం న్యూస్) : అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలను తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటికి పంపిణీ చేశారు. తొలుత పూజారులు, అర్చకులు గ్రామంలోని స్థానిక సీతాదేవి సమేత కోదండ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులు, పెద్దలు ఇంటింటికి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు పూజారులు అక్షింతలకు ఆశీర్వదించబడాలని ఉద్దేశ్యంతో పూజలు చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, దిరిశాల శేషుబాబు, వద్దే వెంకటేశ్వరరావు, కొత్తపల్లి పిచ్చయ్య, వద్దే వెంకటయ్య, దిరిశాల వెంకటయ్య, దిరిశాల పెద్ద నరసింహారావు, పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వాహనంపై వెళ్తున్న వారిపై దాడి, కేసు నమోదు

గజ్వేల్ నియోజకవర్గం:16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని అడ్డగించి దాడి చేసిన సంఘటన మంగళవారం గజ్వేల్ రైల్వే బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. గజ్వేల్ క్రైం సీఐ రంగకృష్ణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన పుల్లా ఐలయ్య, అతని భార్య బాగవ్వల తమ్ముడు చెట్కూరి నాగయ్య, లక్ష్మిలతో బెజుగామ గ్రామంలోని వ్యవసాయ భూమి వద్ద రోడ్డు విషయమై గొడవ జరిగింది. ఐలయ్య కుటుంబీకులు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మంగళవారం గజ్వేల్ పోలీసులు రెండు కుటుంబాలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. భూ వివాదంపై పోలీసులు వారిని మందలించి ఇరు కుటుంబాలను అక్కడి నుంచి పంపించారు. ఇంతలో ద్విచక్రవాహనంపై బెజుగామ గ్రామానికి తిరిగి వెళ్తున్న పుల్లా ఐలయ్య, అతని భార్య బాగవ్వపై వెనుక వస్తున్న పుల్లా మల్లయ్య, పుల్లబాబు కర్రలతో దాడి చేసి తీవ్ర గాయాలపాలయ్యారు. రోడ్డుపై పడిపోవడంతో ఐలయ్య, బాగవ్వ గాయపడగా స్థానికులు 108 కి సమాచారం అందించగా 108 సిబ్బంది వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిపై ఐలయ్య కుమారుడు కరుణాకర్ గజ్వేల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి చేట్కూరి నాగయ్య, లక్ష్మిల ప్రోద్బలంతో తన మామ పుల్లా బీరయ్య, బావ పుల్లాబాబు తన తండ్రి ఐలయ్య, తల్లి బాగవ్వపై కర్రలతో దాడి చేశారని కరుణాకర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కరుణాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గజ్వేల్ క్రైం సీఐ రంగకృష్ణ తెలిపారు.



# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావవెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక




సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంఛార్జ్ కావలెను

# బడి పిల్లలకు ఒంటి పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించాలి

**బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు కిష్టయ్య,**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 16, (ప్రజా కలం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు, ఒంటి పరీక్షలు నిర్వహించాలని ఆన్లైన్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుచున్న పిల్లలు ప్రత్యేకంగా కంటి చూపు, రక్తహీనత, థైరాయిడ్, డెంటల్, విటమిన్ డి లోపం, హృదయ సంబంధమైన సమస్యలతో బాధపడుతున్నారని పిల్లల్లో ఉన్న ఆరోగ్య సంబంధ సమస్యలు ముందుగానే గుర్తిస్తే వాటి నివారణ సులభతరం అవుతుందని వారు ప్రభుత్వానికి సూచించారు. ఆరోగ్య తెలంగాణ సాకారం అవ్వాలంటే బడి పిల్లల ఆరోగ్యం కూడా ముఖ్యమైనదని వారన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ



**కల్వకుర్తి, జనవరి 16,(ప్రజా కలం):** హైదరాబాదులో తన నివాసంలోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారందరికీ స్కీముల అందేలా చూడాలని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో సమన్వయంతో ఐక్యమత్యంతో పనిచేసి 17కు 17 పార్లమెంటు స్థానాలను గెలిచి శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయాడానికి కృషీ చేయాలనీ రాష్ట్ర అసెంబ్లీ స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారని రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ అన్నారు.

# దహన సంస్కారులకు ఆర్థిక సహాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, రంగారెడ్డి, జనవరి 16 (ప్రజా కలం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామంలో కట్రావత్ బిచ్చాని (75) అనారోగ్యంతో నిన్న రాత్రి 11:00 గంటలకి మరణించడం జరిగింది. తండా నాయకుల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ తన ట్రస్టు ద్వారా 3000 రూపాయ శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ పాతకోట తండా ద్వారా 3000 రూపాయలను గ్రామ యువ నాయకుడు వడ్త్యావత్ జగన్ నాయక్ 2000 రూపాయలను కొర్ర తావుర్య నాయక్ 2000 రూపాయలను మొత్తం అమౌంట్ 13000 రూపాయలు దాహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్, తండా నాయకులు ,యువకులు, పెద్దలు తదితరులు, శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ మెంబెర్స్ పాల్గొన్నారు..

# ఘనంగా జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రేవంత్ మిత్రమండలి, యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి**

**మాడ్గుల గ్రామ సర్పంచ్ అంబాల జంగయ్య గౌడ్**

**మాడుగుల మాజీ సింగల్ విండో చైర్మన్ బుజ్జా మోహన్ రెడ్డి**

**మాడ్గుల, కల్వకుర్తి, జనవరి 16, (ప్రజా కలం):** కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం కేంద్రంలో ఘనంగామాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు జైపాల్ రెడ్డి విగ్రహం వద్ద ఆయన 82వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గ్రామ సర్పంచ్ అంబాల జంగయ్య గౌడ్, మాడుగుల మాజీ సింగల్ విండో చైర్మన్ బుజ్జా మోహన్ రెడ్డి, మాడుగుల్ ఎక్స్ ఎంపీపీ జంగయ్య ఎంపీటీసీ లక్ష్మీ లక్ష్మయ్య,



ఎంపీటీసీ మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ మిద్దె రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోతాల కృష్ణయ్య , గౌడ సంఘ అధ్యక్షులు అరవింద్ గౌడ్, వార్డ్ మెంబర్స్ కళ్ళు ముత్యం రెడ్డి, అన్యపాక యాదయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్యపాక విజయ్ ,నరసింహ పులి కంటి మైసయ్య మాడుగుల మాజీ ఎంపిటిసి దేవయ్య గౌడ, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు భాస్కర్ హుస్సేన్, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూదిని గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

**క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**కల్వకుర్తి,జనవరి 17, (ప్రజా కలం):** నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెల్జాల్ ప్రీమియర్ లీగ్ 10 వ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మ్యాచ్ విన్నర్స్‌కి మొదటి బహుమతి 10,,000 (పదివేల రూపా యలు) అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెల్జాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులకు అందరికీ శుభాకాంక్షలు క్రీడలతో మానసిక ఉల్లాసం ,స్నేహ బంధాలు ఏర్పడతాయని వారు అన్నారు.

క్రీడాకారులు మీరు అడిగిన విధంగా మీ కోరిక మేరకు వచ్చే సంవత్సరం వరకు మన క్రికెట్ గ్రౌండ్ లెవలింగ్ పూర్తి చేసి చుట్టూ ట్రాక్ లైన్ ఏర్పాటు చేస్తానని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ అబ్బాస్, జిల్లా కోఆప్షన్ బుజ్జు బర్ రెహమాన్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కున రవి, ఉప్ప సర్పంచ్ అజిజ్,ఎంపీటీసీ అంబాజి, ప్రకాష్,శ్రీనివాస్, రిపోటర్ విష్ణువర్ధన్, వానరసి వెంకటేష్, సాయికుమార్, అవినాష్, గోపాల్ కృష్ణ,కయ్యుమ్, వార్డు సభ్యులు విజయ్ కుమార్,శ్రీరామ్,యాదయ్య, పెంటయ్య గౌడ్ , నాయకులు , అరిఫ్, సుధాకర్, రాఘవేందర్, విజయ్, శేఖర్, శ్రీను, రషీద్, శ్రీశైలం,రాము,లింగం,కృష్ణ,సుల్తాన్ క్రీడాకారులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.






# వివేకానంద సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : వివేకానంద సేవ ఫౌండర్ అశోక్**

**మహేశ్వరం జనవరి 16, (ప్రజా కలం):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వివేకానంద సేవ ఫౌండర్ అశోక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కు గూడ మున్సిపాలిటీ, రావిరాల గ్రామం ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో సంక్రాతి సంబరాలలో భాగంగా కనుమరోజు గత 14 సంవత్సరాల నుండి విజయ వంతంగా ముగ్గుల పోటీలు సీనియర్ అడ్వకెట్మరియు వివేకానంద సేవ ఫౌండర్ అశోక్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన పిల్లల భవిష్యత్తు తల్లి దండ్రులు పెంపకం పైనే ఆధారపడి ఉంది సంస్కృతి సంప్రదాయలు పిల్లలకు చిన్ననాటి నుండి నేర్పించాలని అపుడే పిల్లలు అన్ని అలవాటూ చేసుకొని తెలుసుకుంటాని తెలిపారు. ఈ కార్యక్రమం స్కూల్, కళాశాల, గృహిణి విభాగల వారికి మొదటి ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు నగదు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి,పల్లటి శివలింగం, తలారి శ్రీనివాస్, బోధ యాదగిరి రెడ్డి, తూళ్ల ప్రవీణ్, విశ్వనాథ్ చారి, మహేందర్ వివేకానంద సేవ సమితి వాలంటీర్లు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు గెలుపొందిన మహిళాలు లిఖిత, స్పందన,రజిత,గృహిణి,శుష్మ సుజాత, జ్యోతి కళాశాల, సింధూజ భవ్యశ్రీ, మమతా తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ జోడో న్యాయ్ యాత్రకి సంగీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లా రెడ్డి

**మహేశ్వరం జనవరి 16, (ప్రజా కలం):** రాహుల్ గాంధీ జోడో న్యాయ్ యాత్ర కి సంగీభావంగా న్యాయ్ యాత్ర లోగో స్టికర్ ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లా రెడ్డి కారు కి అంటించటం జరిగిందని అయన తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర,66 రోజులు ,15 రాష్ట్రాల మీదుగా ,6700 కిలోమీటర్లు కొనసాగి మహారాష్ట్ర ముంబయి లో ముగియనున్న ఈ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ గ్రామ పరిధి లోని కాశీ బుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి శివాలయంలో నవారు మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు చేయటం జరిగింది. మణిపూర్‌లో రెండు రోజుల క్రితం మొదలైన జోడో న్యాయ్ యాత్రలో సామాన్య ప్రజల తో మమేకమైన రాహుల్ గాంధీ గత పది సంవత్సరాల కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ని వంచిస్తోందని కోట్ల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి పది సంవత్సరాలలో ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రయివేట్ పరం చేసి ఉన్న ఉద్యోగాలే ఊడి పోయే పరిస్థితులు మోడీ ప్రభుత్వంలో చూస్తూ ఉన్నామని రాహుల్ గాంధీ జోడో న్యాయ్ యాత్ర లో ప్రజలకు గుర్తుచేస్తున్నారు. ఒక వైపు నిరుద్యోగిత పెరిగి పోతోంది. రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మోడీ ప్రభుత్వ వైఖరి వల్ల ఆర్థిక ,సామజిక అసమానతలు పెరుగుతున్నాయని దేశంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగు తుందని రాహుల్ తెలియ చేస్తున్నారు. ప్రత్యేకమైన బస్సులో ప్రయాణిస్తూ గ్రామీణ ప్రాంతాలు , నగరాలు వచ్చినపుడు పాదయాత్ర చేస్తూ స్థానిక ప్రజలైన విద్యార్థులు , నిరుద్యోగులు ,రైతుల సమస్యలు తెలుసుకుంటూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని మేము భరోసాగా ఉంటామని ప్రజలందరికి న్యాయం జరురుగుతుందని రాహుల్ గాంధీ తెలియచేస్తూ ముందుకుసాగుతున్నారని నవారు మల్లా రెడ్డి అన్నారు.





# జననేత ద్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఊర్కొండ,కల్వకుర్తి జనవరి 16, (ప్రజా కలం):** పేద బడుగు, బలహీన వర్గాల నాయకులు, జననేత మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నగారి జన్మదిన సందర్భంగా ఊర్కొండపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం అర్చన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

విజయవాడ : ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న కంటైనర్ లారీని బుల్లెట్ బండి ఢీకొట్టింది. ఘటనలో ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందింది. సంక్రాంతి పండుగ సెలవులు సందర్భంగా ఇద్దరు యువతీ యువకులు హైదరాబాద్ నుంచి కోనసీమ జిల్లా రామచంద్రపురం కు బుల్లెట్ పై వెళ్తున్నారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ సమీపంలో అగిఉన్న భారీ కంటైనర్ అంచున బుల్లెట్ ఢీకొంది. దీంతో బుల్లెట్ పై ప్రయాణం చేస్తున్న బొప్పన చాందిని (25) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా,యువకుడు గాయపడ్డాడు. సమాచారం అందుకుని ప్రమాద స్థలానికి చేరుకున్న ఆత్కూరు పోలీసులు. వివరాలు సేకరిస్తున్నారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## కల్వర్ట్ లో కారు, ఆటో.. దంపతుల మృతి

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ఘాన్సి మియా గూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక బైకు, ఆటో, కారు ఢీకొని అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లాయి. ఘటనలో దంపతులు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ కోసం తీసిన కల్వర్టు వద్ద ప్రమాదం జరిగింది. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు

**పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ : విజయవాడ నగరం పైపుల రోడ్డు లోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ఘనంగా మూడవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు బోండా ఉమయమహేశ్వరరావు హాజరయ్యారు. క్రీడాకారుల వందన కార్యక్రమం అనంతరం వారిని ఉద్దేశించే ప్రసంగిస్తూ విజయవాడలో రెండవసారి సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విజయమని పోటీలు నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఎంతో కృషి చేస్తుందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో షూటింగ్ బాల్ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు చేస్తున్న షూటింగ్ బాల్ క్రీడాభివృద్ధిని ప్రశంసిస్తూ పోటీలు నిర్వహించిన కృష్ణాజిల్లా అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు, కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి గోగులమూడి విజయ్ కుమార్ మరియు అసోసియేషన్, వారికి సహకరించిన రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కర్ణాటక, కేరళ ,తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి సీనియర్ జూనియర్ బాలుర బాలికల విభాగాలలో 300 మంది కి పైగా క్రీడాకారులు హాజరైనట్లు పోటీల నిర్వాహ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ , శివకృష్ణ, స్టాలిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సుమలత, కోశాధికారి నసీమా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనవాస్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి గంగాధరయ్య, పుదుచ్చేరి కార్యదర్శి సెల్వం, కేరళ కార్యదర్శి షఫీ, తమిళనాడు కార్యదర్శి సిద్దేశ్వరం హాజరవగా ఈ పోటీలకు పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య హాజరయ్యారు. టోర్నమెంట్ కన్వీనర్ గా జీత్ రాజ్ (ఉత్తరప్రదేశ్) నుంచి హాజరయ్యారు.

## విద్యార్థిని హత్య చేసిన కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**- తీర్పు చెప్పిన కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి గొల్ల శ్రీదేవి**

**- వివరాలు వెల్లడించిన బద్వేలు రూరల్ సీఐ విక్రమ సింహా**

బద్వేలు : బద్వేల్ మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన గొడుగునూరు శిరీష (19) 2021 జూన్ 18వ తేదీ దారుణ హత్యకు గురైంది. ఆమె స్వగ్రామంలోనే ముగ్గురు యువకులు ఆమెను దారుణంగా హత్య చేశారు. ఆమె ఇంటి వద్దనే ఈ దారుణం చోటు చేసుకుం.ది శిరీష బద్వేల్ పట్టణం వీరారెడ్డి కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుంది. ఆమెను అట్లూరు మండలం మాడపూరు గ్రామానికి చెందిన బాలరాజు చరణ్ అనే వ్యక్తి శిరీషను ప్రేమిస్తున్నానంటూ వేధించేవాడు. ఆమె కళాశాలకు వెళ్ళినప్పుడు ఆమె వెంటపడి వేధించేవాడు. ఇలా రోజులుగా జరుగుతుండేది. ఈ క్రమంలో బాలరాజు చరణ్ తన స్నేహితులు నయాబ్ రసూల్, సోమల నరసింహలను వెంటబెట్టుకొని తన ఇంటి వద్ద పత్తి చేనులో పనిచేస్తున్న శిరీషను అత్యంత కిరాతంగా హత్య చేశారు. ఆమె శరీరంపై 24 సార్లు కత్తితో పొడిచి అత్యంత కిరాతకంగా హత్య చేశారు. విద్యార్థి శిరీష హత్య కడప జిల్లా వ్యాప్తంగా అప్పట్లో సంచలనంగా మారింది. అప్పటి బద్వేలు రూరల్ పోలీస్ సిఐ రమేష్ బాబు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత సీఐ రమేష్ బాబు తో పాటు ఆ తర్వాత వచ్చిన సీఐ హనుమంతు నాయక్ ఇప్పుడు సీఐ విక్రమ సింహ పూర్తిస్థాయిలో విచారణ జరిపి కోర్టుకు ఆధారాలు సమర్పించారు. దీంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి ఈ ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పినట్లు బద్వేలు గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## రామమందిరం అక్షింతల పంపిణి కార్యక్రమం

**- పాల్గొన్న బీజేపీ నేత బానోతు విజయలక్ష్మి**

ఇల్లందు : ఎన్నో ఏళ్లగా ఉన్న హిందువుల కల అయోధ్యలో రామమందిరం నిర్మాణం ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమైందని బిజెపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి తెలిపారు. ప్రధాని మోడీ,హోంమంత్రి అమిత్ షా నేతృత్వం లో కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని. ఇల్లందు టేకులపల్లి మండలం లో రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అక్షింతలను పంపిణీ చేశారు. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో నిర్వాహకులు అక్షింతల పంపిణీని ప్రారంభించారు.

## బిల్లులు ఇవ్వలేదని మేస్త్రి సెల్ టవర్ ఎక్కి నిరసన

బేతంచేర్ల : ఆర్ అండ్ బి పనులలో భాగంగా బ్రిడ్జిలు,వంతెనలు నిర్మిస్తూ జీవనం కొనసాగించే ఓమేస్త్రి కి16 నెలలుగా కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించకపోవడంతో మనస్తాపంకు గురై సెల్ టవర్ కి ఆత్మహత్యకు పాల్పడడం మండలంలో చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు గ్రామానికి చెందిన కోలాటి సత్యనారాయణ,అతని కుమారుడు సతీష్ ఇద్దరూబేతంచర్ల,డోన్ మండలాల కు చెందిన ఆర్ అండ్ బి పనులైన బ్రిడ్జిలు, వంతెనలు కార్మికులచేత నిర్మిస్తున్నారు.గుత్తేదారుడు పైడాల బలరామిరెడ్డి అలియాస్ పిటిఆర్ గా చలామణి అవుతూ టెండర్లు వేసి నిర్మాణాలను చేస్తున్న విషయం విధితమే.ఈ గుత్తేదారుడైన పిటిఆర్ నుండి తండ్రీ కొడుకులిద్దరూ వంతెనలను నిర్మించిన కార్మికులకు వారు బయట అప్పులు చేసి చెల్లించడం తో అప్పులిచ్చిన వారు ఒత్తిడికి గురి చేయడం, గుత్తేదారుడు పిటీఆర్ పలకకపోవడంమే కాకుండా బెదిరింపు లకు గురి గురిచేయడం తో విసిగు,వేసారిన కోలాటి సత్యనారాయణ తమకు చావే శరణమని సెల్ టవర్ ఎక్కి, పెట్రోల్ పోసుకొని చనిపోతానని చెప్పడంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఐ ప్రియతమ రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి విచారించగా గుత్తేదారుడు 16 నెలలుగా 10 లక్షల నలభై వేలు రూపాయలను చెల్లించకుండా ఇబ్బందుల గురి చేస్తున్నాడని, డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నాడని సీఐ కు సత్యనారాయణ మొరపెట్టుకున్నారు.మీకు రావాల్సిన డబ్బులు పూర్తిగా చెల్లించే బాధ్యతను తీసుకొని మీకు న్యాయం చేస్తానని, హామీ ఇవ్వడంతో అతను టవర్ దిగాడు.

# టీఆర్ఎస్సే కావాలంటున్న నేతలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్సెస్ టీఆర్ఎస్‌గా మారింది గులాబీ పార్టీ పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును.. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చడంపై కార్యకర్యల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. పలువురు సీనియర్ నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ నిర్ణయంపై.. బీఆర్ఎస్ అధినేత.. కేసీఆర్ ఎలా స్పందిస్తారనే విషయం ఇప్పుడు ఆసక్తి రేపుతోంది.తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించి రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణలో తనదైన మార్క్ వేసుకున్న గులాబీ పార్టీకి.. బీఆర్ఎస్ పేరు పెద్దగా కలిసిరాలేదు. ఉద్యమ పార్టీగా ప్రజలకు చేరువై.. రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ప్రజల మన్ననలు పొందింది. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు విజయం సాధించి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించింది. రెండోసారి రాష్ట్రంలో టీఆర్ఎస్ పేరు తోనే అధికారంలోకి వచ్చినా జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలన్న అభిప్రాయంతో పార్టీ అధినేత కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ వెల్లడించారు. పార్టీ కార్యవర్గం సంపూర్ణ మద్దతు తెలపడంతో పార్టీ పేరు భారత రాష్ట్ర సమితిగా మారింది.పార్టీ పేరు మార్చిన కేసిఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టి.. పార్టీని విస్తరించే కార్యాచరణను అమలు చేశారు. మహారాష్ట్ర, ఢిల్లీలో పార్టీ కార్యాలయాలను మొదలుపెట్టారు. ఇదే సమయంలో పార్టీ క్యాడర్ నుంచి పేరు మార్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూ వచ్చాయి. టీఆర్ఎస్ పేరు మార్చడంతో.. తెలంగాణ ప్రజలకు పార్టీ దూరమైందన్న వాదనను కొంతమంది తెలంగాణ ఉద్యమకారులు తెరపైకి తెచ్చారు. పార్టీ పేరు మార్పు ప్రభావం ఎన్నికలలో ఉంటుందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. పార్టీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంగా అధినేత కేసిఆర్ నేతల అభ్యంతరాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. దాదాపు రెండేళ్ల పాటు జాతీయ రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రాష్ట్రాల్లో బీఆర్ఎస్ అధినేతగా కెసిఆర్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించే యత్నం చేశారుఈలోపే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో.. బీఆర్ఎస్‌గా తొలి ఎన్నికల్లో అధికార పార్టీకి రాష్ట్రంలో ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి. ఎన్నికల ఫలితాలపై సమీక్షలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌కు ఈ సమీక్షల్లో పార్టీ పేరు మార్పు పైన కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా మళ్లీ పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ పార్టీ పెద్దలకు తమ అభిప్రాయాలను వినిపిస్తున్నారు. రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న కడియం శ్రీహరి లాంటి నేతలు కూడా తెలంగాణ రాష్ట్ర సమితి పేరు తెలంగాణ ప్రజలతో మమేకం అయిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.వరుసగా నిర్వహిస్తున్న సమావేశాల్లో పేరు మార్చాలని డిమాండ్ పెరుగుతుండడంతో పార్టీ కూడా ఇప్పుడు పునరాలోచనలో పడిందన్న చర్చ గులాబీ నేతల్లో వినిపిస్తోంది. బీఆర్ఎస్ మళ్లీ టిఆర్ఎస్ గా మారుతుందా అన్న చర్చ కూడా తెరపైకి వస్తుంది. పార్టీ పేరును మార్చాలన్న డిమాండ్ పెద్ద ఎత్తున వస్తే పార్టీ అధినేత కేసిఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్న ఆసక్తి కూడా రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరమే ఇందుకు సంబంధించిన నిర్ణయం ఉండవచ్చని తెలుస్తోంది

# కేటీఆర్ మెడకు ఈ ఫార్ములా..



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మాజీ మంత్రి , బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కెటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉందా? అనేది చర్చనీయాంశమైంది. బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కెటీఆర్ పర్యవేక్షణలో ఉన్నప్పుడు ఫార్ములా ఈ రేస్ జరిగింది. కెటీఆర్ ఫామ్ హౌజ్ మీద డ్రోన్ కెమెరా ఎగిరిందన్న సాకు తో రేవంత్ రెడ్డిని జైలుకు పంపించడం లో కెటీఆర్ ముఖ్య భూమిక వహించారు. ఆధారాలు లేకుండానే అప్పట్లో రేవంత్ రెడ్డిని కటకటాల పాలు చేయడంలో కెటీఆర్ పాత్ర కీలకం. 2023 ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధికారంలో వచ్చింది. అప్పటి ఫామ్ హౌజ్ ఎపిసోడ్ లో రేవంత్ రెడ్డి బాధితుడు. ప్రస్తుతం ఆ బాధితుడే తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. ఫార్ములా ఈ రేస్ కుంభకోణంలో కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా కెటీఆర్ . ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద ఉన్నాయి. హైదరాబాదులో ఫార్ములా ఈ రేస్ రద్దు అయింది. ఫిబ్రవరి 10న జరగాల్సిన ఈవెంట్ ను రద్దు చేస్తున్నట్టు నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. రద్దు చేసుకోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వ సహాయ నిరాకరణ. ప్రభుత్వం నుంచి స్పందన సరిగా లేకపోవడం వల్లే రద్దు చేసుకుంటున్నామని నిర్వాహకులు ఇప్పటికే ప్రకటించారు. అక్టోబర్ 30, 2023న సంతకం చేసిన హోస్ట్ సిటీ ఒప్పందాన్ని నెరవేర్చకూడదని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నిర్ణయం తీసుకోవడంతో ఈవెంట్ రద్దయినట్లు వారు చెప్పారు. ఫార్ములా ఈ రేసింగ్ రద్దు కావడంపై స్పందిస్తూకేటీఆర్ ట్వీట్ చేశారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తిరోగమన చర్యలకు నిదర్శనం అని విమర్శించారు. ఈ రేస్ లాంటి కార్యక్రమాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ నగరానికి, దేశానికి పెట్టుబడులు, కీర్తి వస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతాయన్నారు. ఫిబ్రవరి 10న జరగాల్సిన ఈవెంట్ ను ప్రభుత్వం నుంచి స్పందన సరిగా లేకపోవడం వల్లే రద్దు చేసుకుంటున్నామని ప్రకటించడంతో.. స్పందిస్తూ కేటీఆర్ ఈ ట్వీట్ చేశారు.తెలంగాణ డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క ఫార్ములా ఈ స్కాం బయటపెట్టారు. ఫార్ములా ఈ రేస్ ట్రై పార్టీ అగ్రిమెంట్.

రాష్ట్రానికి మేలు చే కూర్చే అగ్రిమెంట్ కాదు అని పరిశీల కులు అంటున్నారు. ఒక్క రూపాయి రాష్ట్రానికి లాభం లేకుండా చేసుకున్న అగ్రిమెంట్ ఇది. ఫీజు కట్టాల్సిన కంపెనీ టికెట్లు అమ్ముకుని వెళ్లిపోయింది. ఫార్ములా ఈ రేస్ కోసం 110 కోట్ల రూపాయలు కట్టకుండా వెళ్లిపోవడంతో ఆ భారం రాష్ట్రప్రభుత్వంపై పడింది. దీనివల్ల ప్రజలకు మేలు చేకూరే ప్రయోజనం శూన్యం. అయినా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పచ్చిగా రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి ఫార్ములా ఈ రేస్ దోహదపడుతుందని కెటీఆర్ భావన. బిజినెస్ రూల్స్ కు విరుద్ధంగా ఈ వ్యవహారం నడిచింది. వ్యక్తుల కోసం వ్యవస్థలను వాడుకున్నారు. ఈ అగ్రిమెంట్ ప్రకారం ఒక విడత 55 కోట్ల రూపాయలు కట్టబెట్టడంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కీలకపాత్ర పోషించారు. మంత్రి కెటీఆర్ ఆదేశం మేరకే తాను 55 కోట్ల రూపాయల ఫండ్ ను రిలీజ్ చేశానని అరవింద్ కుమార్ చెబుతున్నారు. 55 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలంటే కెబినెట్ ఆమోదం కంపల్సరీ. కెటీఆర్ బామ్మర్దికి లాభం చేకూర్చడానికి, కెటీఆర్ తనయుడు హిమాన్షు ఎంజాయ్ మెంట్ కోసం ఫార్ములా ఈ రేస్ దోహదపడిందని ప్రభుత్వం గుర్తించింది. లోకసభ ఎన్నికలకు ముందే కెటీఆర్ ను జైలుకు పంపించాలని తెలంగాణ ప్రభుత్వం పావులు కదుపుతోంది.

# మల్కాజ్‌గిరి బరిలో అరడజను నేతలు

హైదరాబాద్ : బీజేపీలో హాట్ టాపిక్‌గా మారింది మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం. ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు అరడజను మంది నాయకులు పోటీ పడుతున్నారు. బీజేపీలోని కీలక నేతల తో పాటు విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు సైతం టికెట్ ఆశిస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. పార్టీ కార్యక్రమాలతో కొంత మంది ప్రజల్లోకి వెళ్తుండగా.. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో మరికొందరు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో ఇంకొంత మంది అధిష్టానం మనసు దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గం. దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో సుమారు 4 వేలకు పైగా పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. 35 లక్షల పైచిలుకు మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రజలు ఈ నియోజకవర్గంలోనే ఎక్కువగా సెటిల్ కావడంతో మినీ ఇండియాగా పిలుస్తారు. అయితే ఈ నియోజకవర్గంలో పట్టు సాధించాలంటే అంత సులువైన పనేం కాదు. అయినా ఇక్కడ నుంచి పోటీకి బీజేపీ నేతలు సై అంటున్నారు. తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉండేందుకు పోటీ పడుతున్నారు.ఈ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న వారిలో ఈటల రాజేందర్, బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు తో పాటు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్స్ అధినేత మల్క కొమురయ్య టికెట్ ఆశిస్తున్నారు. ఈటల రాజేందర్ విషయానికి వస్తే హుజూరాబాద్, గజ్వేల్‌లో ఓడిపోయిన అనంతరం ఎంపీ బరిలో ఉండాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఈటల దృష్టి మల్కాజ్‌గిరిపై పడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు ఉన్న పరిచయాలతో పాటు మోదీ చరిష్మా ఈ నియోజకవర్గంలో తనను గెలిపిస్తాయని సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నట్టు సమాచారం.బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు సైతం మల్కాజిగిరి టికెట్ ఆశిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో కలియతిరుగుతూ ప్రజల మధ్య ఉంటున్నారాయన. బండి సంజయ్ ఈ నియోజకవర్గంలో పాద యాత్ర చేసిన సమయంలో నిత్యం ఆయన వెంట నడుస్తూ పాదయాత్రలో కనిపించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. అంతే కాకుండా పార్టీ నేతలు, కార్యకర్తలను భరత్ దర్శన్ యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మిక కేంద్రాలు, దేవాలయాలకు తీసుకుని వెళ్తారాయన.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన మల్క కొమురయ్య ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్‌ను స్థాపించి అనతి కాలంలోనే అనేక విద్యా సంస్థల అధినేతగా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో 15 పాఠశాలలు, కళాశాలలు స్థాపించి విద్యను అదిస్తున్నారాయన. సొంతంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి 25శాతం మందికి ఉచిత విద్యను అందిస్తున్నారు. వ్యవసాయ వ్యర్థాల నుంచి 88 మెగావాట్ల విద్యుత్‌ను తయారు చేస్తూ పర్యావరణాన్ని కాపాడేందుకు తన వంతు సాయం చేస్తున్నారు. తన సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశ్యంతో మల్కాజ్‌గిరి నుంచి పోటీకి సై అంటున్నారు.మాజీ హోం మంత్రి దేవేందర్ గౌడ్ కుమారుడు వీరేందర్ గౌడ్ సైతం మల్కాజ్‌గిరి టికెట్ పై ఆశాలు పెట్టుకున్నారు. వీరితో పాటు మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి లాంటి నేతలు సైతం టికెట్ ఆశిస్తున్నారు. మరి అధిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపుతుందో చూడాలి.

# ఖాకీ నుంచి ఖద్దరు అడుగులు

వరంగల్ : సేవా దృక్పథంతో.. ఒక ప్యాషన్ తో అనేకమంది రాజకీయాల్లోకి వస్తారు. కార్యకర్త నుంచి నాయకునిగా ఎదిగేవారు కొందరు. ఇక కొంతమంది వ్యాపారాల్లో స్థిరపడి రాజకీయాల్లోకి రావాలని కోరికతో రాజకీయాల్లోకి వస్తున్నారు. కానీ పోలీసు ఉద్యోగంలో కొనసాగుతూ.. విశ్రాంత పోలీస్ అధికారులు రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. ఖాకీకి.. ఖద్దరుకు తీవ్ర వైరుధ్యం ఉంటుంది. కానీ అనేకమంది ఖాకీలు పోలీస్ సర్వీస్ లో ఉన్న అధికారులు రాజకీయాల్లోకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక మంది పోలీస్ ఆఫీసర్లు రాజకీయాల్లోకి వస్తున్నారు. కొందరు రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతుంటే. మరి కొందరు వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోటీ చేయడానికి రెడీ అవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికే సీఐ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లో కొనసాగుతున్నారు దొమ్మాటి సాంబయ్య. 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ప్రజా ప్రతినిధిగా గెలవలేకపోయారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరొకరు విశ్రాంత ఐపీఎస్ గా కే ఆర్ నాగరాజు గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లోకి వచ్చి వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలుపొందారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాదులో స్థిరపడ్డ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ బీజేపీ నుంచి రాజకీయ అరంగేట్రం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా పనిచేసిన కృష్ణ ప్రసాద్ వరంగల్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక మరో పోలీస్ అధికారి నాగరాజు. ఈయన డీఐజీ స్థాయి అధికారిగా సర్వీస్ లో ఉన్నారు. అయితే నాగరాజు రాజకీయాల్లో రావడానికి తన సర్వీసుకు రాజీనామా చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ఆమోదించగానే రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కే ఆర్ నాగరాజు అసెంబ్లీకి వెళ్లగా మిగతా ముగ్గురు పార్లమెంట్లో అడుగుపెట్టడానికి గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారు.అయితే వీరంతా ఖాకీ యూనిఫాంలో ఉండి ఖద్దర్ వైపు మళ్లుతున్నారు. 30 సంవత్సరాలు, 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసినవారే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీస్ ఆఫీసర్లు ఎక్కువగా రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఖద్దర్ కు మించిన పవర్ మరొకటి లేదనుకొని ఖాకీ అధికారులు రాజకీయాల్లోకి రావడానికి మొగ్గు చూపుతున్నట్లుగా అర్థం అవుతోంది.

## పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

కమాన్ పూర్ : పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగిరి మండలంలో పర్యటించి కల్వచర్ల గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్, డిస్పెన్సరీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్ ఏరియా, యోగా, డ్రెస్సింగ్ రూమ్ లను పరిశీలించి, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటు లో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసిల్దార్ రామ్ చందర్ రావు, ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్, వేము కనకయ్య ఎంపిటిసి కొట్టె సందీప్, గ్రామ వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ మెంబెర్స్, ఇతర ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్, ఎం.ఎల్.హెచ్.పి.- బి. ధీరజ, ఎం.పి.హెచ్. డబ్ల్యూ డి. తార, పి.తిరుమల, ఆశా లు డి.విజయ లక్ష్మి, ఆర్. రాజ్యలక్ష్మి, టి. స్వప్న, ఈ.శారద, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దు... ఎమ్మెల్యేనే కావాలి

విజయనగరం : ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టి ఆపై మంత్రి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఆయన.. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన ఆకాంక్షలను నీరుగారుస్తూ పార్లమెంటుకు వెళ్లాలని సూచిస్తున్నారు. సీఎం మాట కాదనలేక.. ఎన్నాళ్ళ నుంచో ఉన్న కోరికను తీర్చుకోలేక ఆ కీలక నేత తీవ్రంగా మదన పడుతున్నారు. ఆ నేతే విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను. విజయనగరం జిల్లా రాజకీయాలను కొన్నాళ్లుగా శాసిస్తూ వస్తున్న బొత్స సత్యనారాయణ మేనల్లుడుగా కొన్నాళ్లపాటు తెర వెనక రాజకీయాలు నడిపిన చిన్న శ్రీను గడిచిన ఎన్నికల్లోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. జడ్పీటీసీ గా ఎన్నికైన ఆయనను సీఎం జగన్ మోహన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా నియమించారు. ఇన్నాళ్లు తెరవెనక రాజకీయాలు నెరుపుతూ వచ్చిన శ్రీనివాసరావు తొలిసారి ప్రత్యక్ష రాజకీయాలు చేయడంతోపాటు అధికారికంగా అధికారాన్ని చెలాయిస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని అనుచరుల వద్ద అనేకమార్లు చిన్న శీను చెప్పినట్లు చెబుతారు. అందుకు అనుగుణంగానే నేత గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. విజయనగరం జిల్లాలోని ఎస్ కోట నియోజకవర్గంతోపాటు, శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి చిన్న శ్రీను బరిలోకి దిగుతారని అనుచరులు చెబుతూ వచ్చారు. ఆయా నియోజకవర్గాల నేతలతో నిత్యం టచ్ లో ఉంటూ చాప కింద నీరులా కార్యకలాపాలను నిర్వర్తిస్తూ వస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలకు తన రాక ఇబ్బందిగా పరిణమించకుండా ఉండేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి తో వారికి భరోసా ఇప్పించేందుకు ప్రణాళికలు వేశారు. అనూహ్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిన్న శ్రీనును పార్లమెంటు బరిలోకి దించాలని యోచించారు. ఇదే ఇప్పుడు ఆ నేతకు మింగుడు పడడం లేదు. విజయనగరం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. వీరిలో ఒకరు సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ కాగా, మరో మంత్రి పీడిక రాజన్న దొర ఉన్నారు. అయితే వీరిద్దరి కంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి తో చిన్న శ్రీను కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలో ఏ కార్యక్రమాన్ని సీఎం చేపట్టిన.. దానికి సంబంధించిన పనులన్నింటినీ చక్కబెట్టేది మజ్జి శ్రీనివాసరావే. సీఎంతో ఉన్న సంబంధాలు కారణంగానే తాను వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ బరిలో ఉంటానని సన్నిహితులు వద్ద పలుమార్లు చెప్పారు. కానీ, అనూహ్యంగా విజయనగరం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయించాలని అధిష్టానం యోచించడమే కాకుండా.. అందుకు అనుగుణంగానే సిగ్నల్స్ అందించారు. ఇదే ఇప్పుడు ఆ నేతకు మింగుడు పడడం లేదు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీలో అడుగుపెట్టి.. అధికారంలోకి వస్తే వెంటనే మంత్రి పదవి దక్కించుకొని ఆ అధికార దర్పాన్ని కూడా ప్రదర్శించాలని భావిస్తూ వచ్చిన చిన్న శ్రీను తాజా నిర్ణయంతో నిరాశలో కూరుకుపోయినట్లు చెబుతున్నారు. పార్టీ ఆదేశాలను పాటించడమే తప్ప చేసేదేమి లేదు అంటూ సన్నిహితులు వాపోతున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును విజయనగరం పార్లమెంటు అభ్యర్థిగా పోటీకి దించాలని పార్టీ నిర్ణయించింది. ఇక్కడ సిట్టింగ్ ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ ఉన్నారు. ఈయనకు ప్రత్యామ్నాయం చూపించడకుండా మజ్జి శ్రీనివాసరావును ఖరారు చేస్తే ఇబ్బందులు వస్తాయని పార్టీ భావిస్తోంది. బెల్లాన చంద్రశేఖర్ ను అసెంబ్లీకి పంపించే ఆలోచనలో అధిష్టానం ఉందని చెబుతున్నారు. అన్నీ కుదిరితే ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానాన్ని బెల్లానకు కేటాయించే అవకాశం ఉంది. అక్కడ లోకల్ ఎమ్మెల్యే గొర్ల కిరణ్ ప్రస్తుతం ఉన్నారు. ఈ నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించే అవకాశం ఉంది. వీరిద్దరిలో ఎవరికో ఒకరికి అసెంబ్లీ స్థానాన్ని కేటాయించి.. మరొకరికి నామినేటెడ్ పోస్ట్ అందిస్తామని హామీ ఇచ్చే దిశగా వైసిపి ముఖ్య నాయకులు చర్చలు జరుపుతున్నారు. ఈ సీటు వ్యవహారం తేలక పోవడం వల్లే విజయనగరం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థిని వైసిపి ప్రకటించలేదు. ఇప్పటికే విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో వైవి సుబ్బారెడ్డి చర్చలు జరిపారు. ఇక్కడ జరిపిన చర్చలు విఫలం కావడంతో సీఎం వద్దకు వెళ్లారు. సీఎంతో చర్చలు ముగిసిన తర్వాతే అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం దక్కనున్నట్లు ఎంపీ బెల్లాన సన్నిహి తులతో చెప్పినట్లు చెబుతున్నారు.

# టీడీపీ అభ్యర్థుల్లో భయం

విజయవాడ : ఎన్నికలు సమీపిస్తున్నాయి. పార్టీలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. ముఖ్యంగా అధికార వైసిపి దూకుడు మీద ఉంది. ఇప్పటివరకు 53 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మరో 30 మందిని మార్చేందుకు కసరత్తు చేస్తోంది. అటు ఎంపీ అభ్యర్థుల మార్పు కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు మూడు జాబితాలు విడుదలయ్యాయి. మలి విడత జాబితా రానున్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే వైసిపి వేగంగా అడుగులు వేస్తుండగా.. తెలుగుదేశం పార్టీ నుంచి ఆ స్థాయిలో ప్రకటన రావడం లేదు. అభ్యర్థులు ఖరారు కావడం లేదు. జనసేనతో పొత్తులో ఉండడం ఒక కారణమైతే.. బిజెపి కలిసి వస్తుందని ఎదురుచూపు మరో కారణం. తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తుంది? ఇస్తే ఎక్కడిస్తుంది? జనసేన ఎన్ని స్థానాలు అడుగుతుంది? ఆ పార్టీకి బలమైన నియోజకవర్గాలు ఎన్ని? పొత్తులో భాగంగా టిడిపి వదులుకోవలసిన స్థానాలు ఎన్ని? కొత్తగా బిజెపి కూటమిలో చేరితే ఎక్కడ సర్దుబాటు చేస్తారు? నగర ప్రాంతాల్లోనా? గ్రామీణ నియోజకవర్గాలా? ఇప్పుడు ఏ ఇద్దరు టిడిపి నాయకులు కలిసినా ఇదే చర్చ నడుస్తోంది. తమ అవకాశాలకు ఎక్కడ గండి పడుతుందోనన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. ప్రధానంగా ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, విశాఖ జిల్లాలో జనసేనకు తెలుగుదేశం పార్టీ సీట్లు కేటాయించే అవకాశం ఉంది. అయితే జనసేన సైతం ఉమ్మడి 13 జిల్లాల్లో.. ప్రతిచోట ప్రాతినిధ్యం ఉండాలని కోరుతోంది. ఉభయగోదావరి జిల్లాల్లో సింహభాగం స్థానాలు ఆశిస్తోంది. విశాఖ తో పాటు గుంటూరు,కృష్ణ జిల్లాల్లో కాపులు అధికంగా ఉండే నియోజకవర్గాలను కోరుతోంది. దీంతో అక్కడ టికెట్ ఆశిస్తున్న ఆశావహులు, నాయకులు ఆందోళనతో ఉన్నారు. ఎక్కడ పొత్తులో భాగంగా తమ సీటు పోతుందన్న బెంగ వారిని వెంటాడుతోంది. మరోవైపు బిజెపి కూటమిలోకి వస్తే.. సీట్లు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా నగరాల్లో బిజెపి సీట్లు ఆశిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయవాడ, విశాఖ, గుంటూరు వంటి నగరాలతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లో తాము బలంగా ఉన్నట్లు బిజెపి చెబుతోంది. ఒకవేళ అక్కడ సీట్లను బిజెపి కోరితే మాత్రం.. చాలామంది టిడిపి నేతలు త్యాగాలు చేయాల్సి ఉంటుంది.

# జనసేన వైపు కొణతాల..

విశాఖపట్టణం : టీడీపీ, జనసేన కూటమి ఇతర పార్టీల నేతలకు హాట్ ఫేవరేట్ గా మారింది. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఏదో ఓ పార్టీలో చేరేందుకు సీనియర్ నేతలు ప్రయత్నిస్తున్నారు. జాగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ త్వరలోనే జనసేన లో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన ఆయన తర్వాత వైసీపీలో చేరి రాజకీయంగా దెబ్బతిన్నారు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఆయన ఎన్నికలకు ముందు యాక్టివ్ అవుతున్నారు. ఆయన జనసేన నేతలతో టచ్ లోకి వచ్చిటన్లుగా తెలుస్తోంది. అనకాపల్లిలో తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకుని జనసేనలో చేరికపై కొణతాల క్లారిటీ ఇస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పవన కల్యాణ్ తో ఇప్పటికే మాట్లాడారని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దిగాలని కొణతాల భావిస్తున్నారు. కొణతాల రామకృష్ణ. కాంగ్రెస్ హయాంలో ఉత్తరాంధ్ర రాజకీయాల్లో చక్రం తిప్పారు.. ఉమ్మడి విశాఖజిల్లాలో బలమైన గవర సామాజిక వర్గం ప్రతినిధిగా చెలామణీ అయ్యారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంలో పదేళ్లు పదవుల్లో ఉన్నారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున అనకాపల్లి ఎంపీగా పోటీ చేసిన కొణతాల.. కేవలం తొమ్మిది ఓట్లతో గెలిచారు. ఒక ఎంపీ సింగిల్ డిజిట్ మెజారిటీతో గెలవడం ఇప్పటికీ రికార్డే. అయితే 2009లో ఓడిపోయినప్పటికీ కొంత కాలం ఆయన హవా నడిచింది. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ ను వీడి వైసీపీలో చేరారు. అప్పట్లో పార్టీకి సంబంధించిన ముఖ్య నిర్ణయాల్లో ఆయన భాగస్వామ్యం ఉండేది. 2014లో పార్టీ ఓడిపోవడం, విశాఖ ఎంపీ సీటులో ఎదురైన వైఫల్యాలు కొణతాలను వైఎస్ జగన్ దూరం పెట్టారు. ఆ తర్వాత యాక్టివ్ పాలిటిక్స్ పక్కన పెట్టేసిన రామకృష్ణ సైలెంట్ అయిపోయారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పలు అధ్యయన వేదికలు, సభలు నిర్వహించేవారు. రైతు సమస్యలపై దృష్టి పెట్టారు. చెరకు సాగు ఇబ్బందులు, సహకార రంగంలో షుగర్ ఫ్యాక్టరీలు మూత పడటం వంటి వాటిని అజెండాగా పెట్టుకుని వీలున్నప్పు డల్లా నియోజకవర్గాల్లో తిరుగుతూ వచ్చారు. గత ఎన్నికల ముందు టీడీపీ ఆహ్వానం మేరకు చంద్రబాబును కలిశారు. టీడీపీలోచే రుతారని అనుకున్నారు కానీ.. టీడీపీ నేతల వర్గ పోరాటం వల్ల చేరలేకపోయారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పుడు కొణతాల రామకృష్ణ జనసేన వైపు చూస్తున్నారు. సీట్ల సర్దుబాటులో ఉత్తరాంధ్రలో అనకాపల్లి పార్లమెంట్ సీటు జనసేనకు వస్తే బలమైన అభ్యర్థి అయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# దయనీయం... సిట్టింగ్ ల పరిస్థితి

అనంతపురం : ఎమ్మెల్యేలంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఒకప్పుడు ప్రియ శిష్యులు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యేలే రాజకీయంగా బద్ధ శత్రువులయ్యారు. నిన్న మొన్నటి వరకు అధికార వైసీపీలో ఎమ్మెల్యేలుగా వారి ఆధిపత్యం కొనసాగించారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ తరపున కొత్త ఇంఛార్జీలు వచ్చారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యేల దుస్థితి దయనీయంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు చెందిన ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టారు. దాడులతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ కక్ష సాధింపే అంటున్నారు ఎమ్మెల్యే అనుచరులు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇన్నేళ్లుగా చేస్తున్న మైనింగ్‌పై దాడులకు దిగారు వాణిజ్య పనుల శాఖ, మైన్స్ అధికారులు. బొమ్మనహాల్ మండలం నేమకల్లు సమీపంలో ఉన్న క్వారీల్లో తనిఖీలు చేపట్టారు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు. జీఎస్టీ లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అన్నింటినీ ఆపేయాలంటూ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుచరులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. గురువారం సాయంత్రం నుంచి క్వారీ వద్ద ముడి సరుకు రవాణా లారీలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అధికార పార్టీలో ఇన్నేళ్లుగా ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి చేస్తున్న అక్రమాలపై టీడీపీ ఆందోళన చేస్తే నిర్దాక్షిణ్యంగా అణిచివేశారు. తాజాగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు రంగంలోకి దిగారు. తమను కాదని తమకు బైబై చెప్తున్నా వైసీపీని వీడి వెళ్తున్న నేతలపై అధికారపార్టీ పెద్దలు గరంగరం అవుతున్నారు. కదిరి నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వైసీపీ నుంచి టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న అధికార పార్టీలోని ముఖ్య నేతలనే ప్రభుత్వం టార్గెట్ చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వారి వ్యాపార కార్యకలాపాలపై వివిధ శాఖల అధికారులు దాడులు చేస్తున్నారని అంటున్నారు. కదిరి, రాయదుర్గం ఎమ్మెల్యేల వెంట వెళ్తున్న వైసీపీలోనే అసమ్మతి నేతలపై వైసీపీ అధిష్టానం ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోందని టాక్. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అనుచరులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపణలున్నాయి. తమను కాదని మరొక పార్టీలోకి వెళ్తే ఎంతటివారైనా వదిలేది లేదన్నట్లు వైసీపీ అధిష్టానం వ్యవహరిస్తోందనే టాక్ వినిపిస్తోంది. ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వాధికారులకు పట్టలేదని ఇప్పుడు మాత్రం దాడులు చేస్తున్నారని ప్రతిపక్ష నేతలు అంటున్నారు.

బాలశౌరి ఔట్

కృష్ణా జిల్లాలో ఇప్పటికే వైసీపీ అధ్యక్షుడు, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసుపార్థసారథి టిడిపిలో చేరుతున్న నేపథ్యంలో అదే జిల్లాలో వైసీపీ బీటలు వారుతుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన బాలశౌరికి టికెట్ లేదనే ఖరారు కావడంతో ఆయన వైసీపీని దాదాపు వీడతారని ప్రచారం జరుగుతుంది. జనసేనలో చేరవచ్చని వార్తలు అందుతున్నాయి. ఎమ్మెల్యే పేర్నినానితో విభేధాలు తారా స్థాయికి చేరుకోవడంతో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పేర్ని నానితో బాటు కృష్ణా జిల్లా వైసీపీ నేతలు మరో మారు జగన్ దృష్టికి బాలశౌరి గూర్చి ఫిర్యాదు చేశారు. జగన్ అసంతృప్తి నేతలను సముదాయిస్తున్నప్పటికీ బాలశౌరిని వదులుకోవడం వైసీపీ అధినేతను వదులుకోవడం ఏ మాత్రం ఇష్టం లేదు. జగన్ కు అత్యంత సన్నిహితుడైన బాలశౌరి వైసీపీని వీడటం పెద్ద నష్టమనే చెప్పాలి. దాదాపు రెండు సంవత్సరాల నుంచి వైసీపీ అధిష్టానికి జిల్లా నేతలు బాలశౌరికి టికెట్ ఇవ్వొద్దని వత్తిడి తెస్తున్నారు. జగన్ ఫోటో లేకుండానే బందరులో పబ్లిక్ మీటింగ్స్ నిర్వహిస్తున్నారు. దీన్ని బట్టి బాలశౌరి వైసీపీకి స్వస్థి పలికినట్టేనని పరిశీలకులు భావిస్తున్నారు.

# కిర్లంపూడికి నేతల క్యూ

కాకినాడ : కాకినాడ జిల్లా కిర్లంపూడిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. టీడీపీ లేదా జనసేనలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేరే అవకాశం ఉందనే వార్తలు రావడంతో అధికార వైసీపీ అలర్ట్ అయ్యింది. ముద్రగడను బుజ్జగించేందుకు వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. ఇప్పటికే వైసీపీ కీలక నేత ఒకరు ముద్రగడతో ఫోన్ లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వైసీపీలో చేరాలని కోరినట్లు సమాచారం. ఇక కాపు నేతగా పేరున్న తోట త్రిమూర్తులును రంగంలోకి దింపింది వైసీపీ. ముద్రగడ ఇంటికి ఆయన వెళ్లనున్నారు. అయితే, అధికార పార్టీ వైసీపీ వైపు చూసే ప్రసక్తే లేదని తన అనుచరులతో ముద్రగడ తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. ముద్రగడ ఏ నిర్ణయం తీసుకుంటారు అనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే జనసేన, టీడీపీ నేతలు ముద్రగడ పద్మనాభంను కలిశారు. దీంతో ముద్రగడ పద్మనాభం టీడీపీ లేదా జనసేనలో చేరే అవకాశం ఉందనే వార్తలు వచ్చాయి. విషయం తెలిసిన వెంటనే అధికార పార్టీ నేతలు అలర్ట్ అయ్యారు. ఆ పార్టీ పెద్దలు రంగంలోకి దిగారు. ముద్రగడను బుజ్జగించే ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ నేత ముద్రగడతో ఫోన్ లో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని, మీకు సంబంధించి పూర్తి స్థాయిలో మాట్లాడేందుకు మిధున్ రెడ్డి మీ దగ్గరికి వచ్చి మీతో మాట్లాడతారు అని ఆ నేత ముద్రగడ పద్మనాభంతో ఫోన్ లో చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే, ఇప్పటికే నేను నిర్ణయాన్ని అయితే తీసుకున్నాను, వైసీపీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా లేనని ఆ కీలక నేతతో ముద్రగడ పద్మనాభం తెగేసి చెప్పినట్లుగా సమాచారం. మరోవైపు కాపు సామాజికవర్గానికి చెందిన కీలక నేత, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును రంగంలోకి దించేందుకు, ముద్రగడ పద్మనాభంతో మాట్లాడేందుకు వైసీపీ వ్యూహాన్ని రచించింది. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైపు మూడు పార్టీలూ చూస్తున్నాయి.

టీడీపీ, జనసేన, వైసీపీ.. ఆయన కోసం వేచి ఉన్నాయి. తమ పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నాయి. మరోవైపు ముద్రగడ పద్మనాభం కుమారుడు గిరిబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి కచ్చితంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తామన్నారు గిరిబాబు. ఈసారి మా నాన్న, నేను ఇద్దరం పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే, పిఠాపురం నుంచి పోటీ చేస్తారా? ప్రత్తిపాడు నుంచి బరిలోకి దిగుతారా? లేదా కాకినాడ ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తారా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. మూడు పార్టీలకు చెందిన నేతలు ముద్రగడతో సంప్రదింపులు జరుపుతున్నారు. ముద్రగడను తమ పార్టీలోకి ఆహ్వానించేందుకు ఎవరికి వారు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, ముద్రగడ పద్మనాభం మాత్రం జనసేన వైపు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

# వలసల పర్వం...అటు నుంచి ఇటు

విజయవాడ : శీతాకాలంలో కూడా ఏపీ రాజకీయాలు రోహిణి కార్తె వేడిని తలపిస్తున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో ఈ హీట్ ఎడారి వాతావరణాన్ని సృష్టిస్తోంది. వడదెబ్బ తగిలినట్లుగా పార్టీ నీరసించిపోతోంది. నిర్వీర్యమైపోతోంది. ఇందుకు కారణం వైసీపీ అధినేత, సీఎం జగన్ తీసుకొనే నిర్ణయాలు. జగన్ తీరు, వైఖరి, తీసుకుంటున్న నిర్ణయాలతో వైసీపీ వరుస షాకులు తగులుతున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల మార్పుతో ఎమ్మెల్యేలలో తీవ్ర అసంతృప్తి నెలకొనగా ఒక్కొక్కరు జగన్ మోహన్ రెడ్డికి బై బై చెప్పేస్తున్నారు. టటా వీడుకోలు ఇక సెలవూ అంటూ పార్టీని వీడుతున్నారు. వారిని ఆపడానికి జగన్ నియమించుకున్న బృందం ఎంత ప్రయత్నించినా, స్వయంగా జగన్ వారికి హామీలు గుప్పించినా ఫలితం ఉండటం లేదు. వైసీపీలో నేతల రాజీనామాల పర్వానికి ఫుల్ స్టాప్ పడడం లేదు. మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డితో మొదలైన ఈ నేతల రాజీనామాల పరంపర అడ్డూ ఆపూ లేకుండా కొనసాగుతూనే ఉంది. తాజాగా బుధవారం (జనవరి 10) కర్నూలు వైసీపీ ఎంపీ సంజీవ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఇక రేపో మాపో ఉమ్మడి కృష్ణా జిల్లా పెనమలూరు సీనియర్ ఎమ్మెల్యే పార్థసారథి కూడా వైసీపీని వీడడం ఖాయమైంది. సంక్రాంతి లోపే పార్థసారథి వైసీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తుంది. వీరు చాలరన్నట్లు ఉరుములేని పిడుగులా.. ఉమ్మడి కృష్ణా జిల్లా తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి కూడా పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. రక్షణ నిధి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ తో చర్చలు జరిపినా ఫలితం లేకుండాపోయింది. ఈ క్రమంలోనే ఆయన వైసీపీని వీడే యోచనలో ఉన్నట్లు సమాచారం. రక్షణనిధి కూడా సంక్రాంతి పండగ లోపే పార్టీకి, పదవికి రాజీనామా చేయడం గ్యారంటీగా చెప్తున్నారు. సొంతపార్టీ నేతల రాజీనామాలు వైసీపీని చిక్కుల్లోకి నెడుతున్నాయి. ముందుగా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. అదే దారిలో అదే జిల్లాకు చెందిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కూడా పసుపుకండువా కప్పుకున్నారు. ఇక మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా చేసిన సంగతి విదితమే. ఇప్పుడు పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి, తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇలా పార్టీని వీడే వారి జాబితా రోజు రోజుకూ పెరుగుతోంది. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, బి. గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్రప్రసాద్, దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ లు కూడా అదే దారిలో నడిచేందుకు రెడీ అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరందరికీ కూడా జగన్ నియోజకవర్గం మార్చడమో, లేదా ఈ సారికి పార్టీ టికెట్ లేదనో చెప్పడమే వీరి ఆగ్రహానికి, అసంతృప్తికీ కారణమని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఆ కారణంగానే ఇప్పటికే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వీరు.. నేడో రేపో పార్టీకి రాజీనామా చేసేసినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే విధంగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పార్టీని వీడి అవకాశం ఉందని చెబుతున్నారు. జగన్ ఏకస్వామ్య, ఏకపక్ష నిర్ణయాల కారణంగానే పార్టీలో వలసల జోరు పెరిగిందని పార్టీ నేతలే చెబుతున్నారు. అంతా నా ఇష్టం.. అంతా నా ఇష్టం.. ఎడాపెడా ఏం చేసినా అడిగేదెవడ్రా నా ఇష్టం అన్నట్లుగా పార్టీలో నన్నడిగేవాడెవరు అన్న తలబిరుసుతో జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయననే కాకుండా పార్టీని కూడా ముంచేస్తున్నాయని పార్టీ వర్గాలలోనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. జగన్ రెడ్డి మొండి వైఖరి కారణంగానే రాజకీయంగా వైసీపీ పతనం దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్న అభిప్రాయం పరిశీలకుల నుంచే కాకుండా పార్టీ వర్గాల నుంచి కూడా వ్యక్తం అవుతోంది. సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నాను కనుక ప్రజలు తనకే ఓటేస్తారని, తానెవరిని చూపిస్తే వాళ్లనే గెలిపిస్తారన్న భ్రమలో జగన్.. సర్వేల పేరిట అభ్యర్థులను మార్చేస్తే గెలిచేస్తాననీ, మళ్లీ అధికారం చేపడతాననీ కలలు కంటున్నారు. అయితే ఇది జరిగే పని కాదని, ఈసారి ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారనీ పార్టీ నేతలే అంటున్నారు. జగన్ తీరు మార్చుకోవాలని అనేక సందర్భాల్లో ఆయనకు చెప్పేందుకు ఎంత ప్రయత్నించినా వినిపించుకోలేదని అంటున్నారు. అందుకే మా దారి మేం చూసుకుంటున్నామంటూ జగన్ పార్టీకి, జగన్ కు గుడ్ బై చెప్పేస్తున్నారు.

## ప్రైవేటు బస్సు దగ్ధం..మహిళ సజీవ దహనం

గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా బెటాలియన్ పెట్రోల్ బంకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి చిత్తూరుకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. వెంటనే మంటలు చెలరేగి బస్సుకు అంటుకున్నాయి. బస్సులోనే ఇరుక్కుపోయి ఓ మహిళ సజీవ దహనం అయింది. ఘటనలో నలుగురికి గాయాలు అయ్యాయి. వారిని గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకరిని హైదరాబాద్ కు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 40 నుంచి 50 మంది ప్రయాణికులు వున్నట్లు సమాచారం. ప్రయాణికులు వివిధ మార్గాల ద్వారా బస్సులోంచి బైటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేసారు. మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదానికి గురైన బస్సు నెంబర్ ఏపీ 39ఎక్స్ 4663. 11 గంటలకు ఆరాంఘర్ నుంచి బయలుదేరింది.

# నంద్యాల పట్టణంలోని 61లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం..

నంద్యాల : పట్టణంలోని 13వ వార్డులో 26లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు, అలాగే 14వ వార్డులో 35 లక్షలతో డ్రైనేజ్ లను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మరియు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మభూన్నిసా, కౌన్సిలర్స్ విమలమ్మ, కాల్వ సరస్వతి, వార్డు ఇన్చార్జిలు సోమశేఖర్ రెడ్డి, నాగరాజు చేతులమీదుగా ఘనంగా ప్రాంభించి ప్రజలకు అంకితం చేయడం జరిగింది. అదేవిధంగా 14వ వార్డులో మరో45 లక్షలతో డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి పనులు వేగపంతంగా చేపడుతున్నామని, వాటి పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు డ్రైనేజ్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నంద్యాల పట్టణాభివృద్ధి ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రతి రోజు ఏదో ఒక వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అలాగే ప్రారంభోత్సవాలను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సొంత స్థలంలో డ్రైనేజ్ ఏర్పాటుకు స్థలం అందించిన శివనాగిరెడ్డి ఉదారతకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. మాటలు చెప్పే వారిని నమ్ముతారా లేదా చేతల్లో పనులు చేసిన వారిని ప్రజలు నమ్ముతారో ఒక్క సారి ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని ఎమ్మెల్యే కోరారు. మరో మూడు నెలల కాలంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయాలను తీసుకోవాలని, మోసపు మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మపద్దని, తాము ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చామన్నారు. మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు, నంద్యాల నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు మళ్లీ తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. నంద్యాలలో ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసిచూపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పంపావలి, రామసుబ్బయ్య, ప్రసాద్ అయ్యా, నాగరాజు, 13వ వార్డు వైసిపి నాయకులు టివై శివయ్య ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చక్రవర్తి, సత్యమయ్య, గేలివి రామకృష్ణ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం:16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలకేంద్రం లోని సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కూక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అందరికి కనుము పండగ శుభాకాంక్షలు తెలిపారు. కనుము పండగ సందర్భంగా సంకట హర హనుమాన్ దేవాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని హనుమాన్ దేవాలయం భక్తుల కోరికలు నెరవేర్చే కొంగు బంగారంగా వెలుగొందుతుంది అని అన్నారు ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తొడుపునూరి రమేష్, గంగిషెట్టి శేఖర్, కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# రికవరీ చేసిన మొబైల్ ఫోన్ అందజేసిన ఎస్ఐ గణేష్




ఎల్లారెడ్డి జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి : ఓ బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి మంగళవారం అతడికి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 19న మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన ముక్కిడి అంజయ్య ఒప్పో ఏ 16 అనే మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడని తెలిపారు. అనంతరం అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించి ఎల్లారెడ్డి పట్టణంలోనే మొబైల్ ఫోన్ ఉన్నట్లు కనుక్కొని దానిని రికవరీ చేసిన ఫోన్ ను బాధితుడికి అందించినట్లు ఆయన తెలిపారు. రద్దీ ప్రదేశాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్లు, బంగారు వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.

## మంగల్ పేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి

# బస్సులు నడుపుతాం

## డిపో మేనేజర్ మల్లేశాయ

ప్రజాకలం సంగారెడ్డి జిల్లా జనవరి 16 : నారాయణఖేడ్ ప్రయాణికుల రవాణా సౌకర్యం కొరకు మంగళపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సులను నడుపుతున్నట్టు డిపో మేనేజర్ మలేషియా చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంత ప్రయాణికులకు నారాయణఖేడ్ రాజీవ్ చౌక్ లో బస్సులు మలపడానికి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉందని నడిరోడ్ల మీద. తోపుడు బండ్లు పెట్టడం తుఫాన్లు నిలపడంతో ప్రయాణీలకు నిల్చడానికి బస్టాండు లేక చాలా ఇబ్బంది కలుగుతుంది నడిరోడ్డుపై ప్రయాణికులు నిలుచుంటున్నారు ఈ చిన్నరోడ్డు.

స్థానంలోనే డివైడర్ కూడా ఏర్పాటు చేసినందుకు చాలా ఇబ్బందికరంగా మారింది ప్రమాదాలు జరిగే ఆస్కారం కూడా. ఉంది డ్రైవర్లు కండక్టర్లు ఇబ్బందులకు గురి అవుతున్నారు తేదీ 17.01 2024 నుండి మంగళపేట బస్టాండ్ నుండి బస్సులు తింపాలని నిర్ణయించుకున్నామని. ఆర్టీసీ వారునిర్ణయించుకున్నారు ప్రయాణికులు మంగళ పేట్ బస్టాండ్ వచ్చి బస్సు ప్రయాణించాలని ఆర్టీసీ ప్రయాణికులకు మూత్రశాలు లేక చాలా ఇబ్బంది గా ఉందని మంగళ పేట్



బస్టాండ్ లో వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఉన్నందున ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని వారు తెలిపారు.

# ప్రజా సేవలే గుర్తింపునిస్తాయి

## - తిగుల్ గ్రామం చైతన్యానికి పెట్టింది పేరు
## - ఏఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం:16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజా సేవ చేసేవారిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో కేబి( కామల్ల భూమయ్య) పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా ఫిల్టర్ వాటర్ ను, ప్రారంభించారు. అలాగే ఇంటింటికీ ఉచిత నీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తేనే ప్రజలు గుర్తు చేస్తారని, ప్రజా నాయకుడిగా ఎదగాలంటే ప్రజా సేవలే ముఖ్యమన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఉచితంగా ఫిల్టర్ వాటర్ ను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఉచిత నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిగుల్ కు పూర్వ వైభవం తీసుకరావాలి. తిగుల్ అంటే ఒకప్పుడు క్రీడలకు కేరాఫ్ అని మళ్లీ నేటి తరం యువత క్రీడలో రాణించి తిగుల్ కు పూర్వ వైభవం తీసుకురావాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి



పండుగ సందర్భంగా గ్రామంలో పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య సహకారంతో స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగదేవపూర్, మర్కూక్ మండలాల వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిగుల్ గ్రామం చైతన్యానికి పెట్టింది పేరని, అలాగే క్రీడల్లో ఎంతోమంది ప్రతిభ చాటి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. నేటితరం యువత మళ్లీ తిగుల్ కు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేలా క్రీడల్లో సత్తా చాటి గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకరావాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడుతాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని కోరారు. వాలీబాల్ క్రీడల్లో తిగుల్ జట్టు ప్రథమ స్థాయిలో, మార్కుకు జట్టు ద్వితియస్థానంలో నిలిచాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ చేతులను మీదుగా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు ఎల్లయ్య, దహనంద్ రెడ్డి, అశోక్, ఎల్లారెడ్డి, భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, మహేష్, రాజేష్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పరశు రామ్, ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొతె

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానించిన డాక్టర్ వంగపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా:16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంగళవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. సత్కరించిన అనంతరం సుప్రసిద్ధ అయినవోలు శ్రీ మల్లికార్జున స్వాముల వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వేలాది మందికి ఆపద్బాంధవుడిగా నేనున్నానంటూ భరోసానిస్తూ లక్షల రూపాయల ఖర్చు కు కూడా వెనకాడక బడుగు బలహీనవర్గాల ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలకు సహకరించి నియోజకవర్గం ప్రజల మనసును గెలుచుకొని శాసనసభ్యునిగా ఎన్నికై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్పుగా కూడా నియామకమైన బీర్ల ఐలయ్య ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి వారికి ఉన్న ఇబ్బందులను తొలగించి ఆలేరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా



తీర్చిదిద్దాలని వారికున్న అనుభవం దృష్ట ప్రజల ఇబ్బందులను వెంటనే గమనించి సమయానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు.




# గజ్వేల్ లో ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా సంబురం

## పాల్గొన్న 33 జిల్లాల జట్లు
## బాలికల విభాగంలో నల్గొండ జిల్లా,
## బాలుర విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్లు జయకేతనం

**గజ్వేల్ :16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలురు, బాలికల కబడ్డీ క్రీడలు ఆదివారం ఉత్కంఠ భరితంగా ముగిశాయి. సిద్ధిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్త ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలకు ఆథిత్యం కల్పించగా, రాష్ట్రంలోని 33 జిల్లాల కబడ్డీ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఆయితే బాలికల విభాగంలో ప్రతిష్టాత్మకంగా సాగిన పోటీలలో రంగారెడ్డి , నల్గొండ జిల్లాల జట్లు ఫైనల్ కు చేరగా, ఎట్టకేలకు చక్కటి ప్రతిభ కనబర్చిన నల్గొండ జిల్లా జట్టు అగ్రస్థానంలో నిలిచింది. అలాగే బాలుర విభాగంలో నల్గొండ, రంగారెడ్డి జిల్లాల జట్లు పోటీ పడగా, చివరకు హెూరా హెూరీగా సాగిన పోటీలో రంగారెడ్డి జిల్లా జట్టు ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్త, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్త, రాష్ట్ర మహిళా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి , కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త , రహీం , శ్యామల మల్లేష్ యాదవ్ , గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ గుప్త, బార్ అసోసియేషన్ నాయకులు పార్థసారధి రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు .

# ఘనంగా మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు (కాంగ్రెస్ పార్టీ) కార్యాలయంలో మంగళవారం దివంగత నేత, మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన రాజకీయాల్లో ఉన్నంతకాలం మచ్చలేని నేతగా పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో రావాలనుకునే యువతకు ఆయన మార్గదర్శకంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్, మాజీ జడ్పిటిసి సభ్యులు గయాజుద్దీన్, సామెల్,



మాజీ ఎంపిటిసి షకావత్ అలీ, చింతల శంకర్, యువ నాయకులు కురుమ సాయిబాబా, నాగం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, సంతోష్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ యువ నాయకుడు
# ఏన్ సీ సంతోష్ కు అరుదైన గౌరవం



గజ్వేల్:16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ముద్దు బిడ్డ ఎన్ సీ సంతోష్ కు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మరియు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారిచే అరుదైన గౌరవం దక్కింది. గజ్వేల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా కబడ్డీ పోటీలు గజ్వేల్ గడ్డపై విజయవంతంగా ముగించినందుకు త్వరలో జరగబోయే నేషనల్ లెవెల్ పోటీలకు రాష్ట్ర స్థాయి జెట్టును ఎంపిక చేసే అవకాశం కల్పించినందుకు 33జిల్లాల కబడ్డీ క్రీడాకారులకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మరియు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారిచే గుర్తింపు పొందిన కబడ్డీ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ పై సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు గా సంతకం చేసే అవకాశం కల్పించి అట్టి సర్టిఫికెట్స్ ని 1000మందికి పైగా క్రీడాకారులకు అందించడం జరిగిందని రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ వారు తెలియజేసారు. ఈ సందర్భంగా కబడ్డీ రాష్ట్ర టెక్నికల్ ప్యానల్ రంగారెడ్డి విభాగానికి చెందిన రాజు మాట్లాడుతూ గొప్ప అవకాశాన్ని పొందిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ అంతకంటే గొప్పగా సద్వినియోగం చేసుకున్నారని జీవితం లో బిగ్గెస్ట్ మైల్ స్టోన్ గా నిలుస్తుందని ఈ సర్టిఫికెట్స్ క్రీడాకారుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చాలా ఉపయోగ పడతాయని తెలిపారు

# సంక్రాంతి నోముల కార్యక్రమంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



గజ్వేల్ :16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నంది బుగ్గ నోములు, వ్రతాలు, నిర్వహించారు మహంకాళి అమ్మవారి ఆలయంలో సామూహిక నోములు నిర్వహించారు ఉదయం నుండే ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు,యువకులు పతంగులు ఎగురవేశారు, గజ్వేల్ లో సంక్రాంతి సందడి నెలకొంది స్థానిక ఆర్యవైశ్య నాయకులు సామ శ్రీధర్ స్వగృహంలో నిర్వహించిన కైలాస గిరి సంక్రతి నోముల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగ పల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి ఆప్యాయత అనురాగాలు మేళవింపు సంక్రాంతి పండుగ అని అందరూ దైవ భక్తి కలిగి ఉండాలని సంక్రాంతి నోములకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు



## మాకుంది ఆ కొంత సమయమే!

కథానాయిక రకుల్‌ప్రీత్ సింగ్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనుంది. ఈ ఫిబ్రవరిలోనే ఆమె తన ప్రియుడు జాకీ భగ్నానీతో కలిసి కొత్త జీవితాన్ని ఆరంభించనున్నట్టు తెలుస్తోంది. అందుకోసం ఏర్పాట్లు కూడా మొదలైనట్టు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఆ వివరాలేవీ బయట పెట్టకపోయినా...రకుల్‌ప్రీత్ సింగ్ తన ప్రేమ జీవితం గురించి, పెళ్లి తర్వాత ప్రయాణం గురించీ ఓ ఇంటర్వ్యూలో అంతరంగాన్ని ఆవిష్కరించారు. "జీవిత భాగస్వామిని కోరుకోవడం సహజమైన ప్రక్రియ. కానీ చిత్ర పరిశ్రమలో భాగమైన వ్యక్తులైతే మాత్రం వాళ్ల గురించి ఎన్నో ఊహాగానాలు వస్తుంటాయి. కొన్నిసార్లు అవి వృత్తి జీవితాలపై ప్రభావం చూపిస్తాయి. నేనూ, జాకీ ఒకే పరిశ్రమకి చెందినవాళ్లం కాబట్టి పరిస్థితుల్ని అర్థం చేసుకుని మెలిగాం. వృత్తి, వ్యక్తిగత జీవితంపై సమతుల్యతని పాటిస్తూ ప్రయాణం చేశాం. మేమిద్దరం రోజుకి పన్నెండు గంటలు పనిచేసే వ్యక్తులం. ఒకరితో ఒకరు గడపడానికి గంట సమయం దొరుకుతుంది. ఆ కొంత సమయాన్ని పనితో సంబంధం లేకుండా... మాకు ఇష్టమైన ఆహారం, వ్యాయామం, ఆరోగ్యం గురించి చర్చించుకుంటూ సరదాగా గడపడానికి ఇష్టపడతామ"ని చెప్పుకొచ్చింది రకుల్‌ప్రీత్ సింగ్.



## కీర్తి.. సందడి

పండగంటే చాలు... చిత్రసీమలో ఉత్సాహం రెట్టింపవుతుంది. కొత్త కబుర్లతో సినీ ప్రియులకి, తారల అభిమానులకి మరింత ఉత్సాహాన్ని పంచుతుంటాయి ఆయా సినిమా వర్గాలు. కొత్త సినిమాలకి సంబంధించిన ఆసక్తికరమైన కబుర్లు... కొత్త ప్రకటనలకి పండగ రోజులే ముహూర్తాలుగా మారిపోతుంటాయి. ఈసారి సంక్రాంతి కూడా అలాంటి ఎన్నో కబుర్లకి వేదికైంది. అంతే కాదు... తారలు తాము పండగని ఎలా జరుపుకున్నారో చెబుతూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోల్ని పంచుకున్నారు. సంక్రాంతి, పొంగల్, లోహ్రి... ఇలా ఒకొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో దేశవ్యాప్తంగా చాలా చోట్ల ఈ పండగ జరుగుతుంది. కొద్దిమంది కథానాయికలు సరికొత్త ఫొటోషూట్‌లతో సామాజిక మాధ్యమాలకీ సంక్రాంతి శోభని తీసుకొచ్చారు. కథానాయిక కీర్తిసురేశ్ పొంగల్ వేడుకల్లో పాల్గొన్న దృశ్యమిది. దీనిపై అభిమానులు రకరకాలుగా స్పందిస్తున్నారు. కీర్తి సంప్రదాయానికి ప్రతీకగా కనిపిస్తున్నారని ఒకరంటే.. ఆమెను చూస్తుంటే ముచ్చటేస్తుందని మరొకరు వ్యాఖ్యానించారు.

## వైట్ అండ్ వైట్‌లో ఇచ్చి పడేసిందిగా

కవులు కాని వారు కూడా కాళిదాసులై పోతారు ఈ అందాన్ని చూస్తే. బికినీలు స్విమ్ సూట్లు వేస్తేనే హాట్ గా ఉన్నట్టా..? అప్పుడప్పుడు తెల్ల చొక్కాల్లో కూడా అంతే వేడి పెంచేయొచ్చు అని నిరూపిస్తోంది జాన్వీ కపూర్. ఈ స్టార్ డాటర్ అందం హొయలు మతులు చెడగొడుతున్నాయ్. కెరీర్ ఆరంభం చిట్టి పొట్టి నిక్కర్లతో మతులు చెడగొట్టిన జాన్వీ కపూర్ తనకంటూ భారీ ఫాలోయింగ్ వచ్చాక మాత్రం నెమ్మదిగా ఫ్యాషన్ సెన్స్ పరంగా పరిణతితో వ్యవహరిస్తోంది. డీసెంట్ గా కనిపిస్తూనే, మాస్ ని టచ్ చేయడమెలానో చేసి చూపిస్తోంది. తాజాగా వైట్ అండ్ వైట్ లుక్ లో జాన్వీ కపూర్ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టింది. సింపుల్ గా వైట్ డిజైనర్ షర్ట్ ధరించి కాంబినేషన్ బ్లాక్ జీన్స్ తో మెరిసిపోయింది ఈ బ్యూటీ. ఫ్రీస్టయిల్ లో తనలోని ఫ్యాషనిస్టా కంటెంట్ ని జాన్వీ ఎలివేట్ చేసిన తీరు ఆశ్చర్యపరిచింది. ఆ అందమైన నేరేడు కళ్లను చక్రాల్లా తిప్పుతూ హార్ట్ బీట్ ని లయ తప్పేలా చేసింది ఈ అమ్మడు. మొత్తానికి దేవర చిత్రంతో తెలుగు యువత గుండెల్ని ముక్క చెక్కలు చేయడమెలాగో ప్రాక్టికల్ గా చూపిస్తుందనే భావించాలి. ప్రస్తుతం ఈ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



## దేవర.. నైజాంలో ఆ స్థాయిలో డిమాండ్ ఉందా?

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ దేవర. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. రీసెంట్ గా వచ్చిన దేవర గ్లింప్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఎన్టీఆర్ కెరియర్ లో దేవర బెస్ట్ మూవీగా నిలిచే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఫిక్షనల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఎర్రసముద్రం నేపథ్యంలో కథ ఉంటుందని గ్లింప్స్ తో స్పష్టం అయ్యింది. ఇక ఈ సినిమాని ఏప్రిల్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత తారక్ నుంచి రాబోయే సినిమా ఇదే కావడంతో ఎక్స్‌పెక్టేషన్స్ పీక్ లో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటి నుంచి ఈ సినిమా బిజినెస్ మీద నిర్మాత ఫోకస్ చేశారు. తారక్ ఇమేజ్, పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో ఉంచుకొని ఏరియా వైజ్ గా ధరలు కోట్ చేస్తున్నారు. ఇందులో భాగంగా నైజాంలోనే ఏకంగా 50 కోట్లు కావాలని నిర్మాతలు డిమాండ్ చేస్తున్నారంట. ఆర్ఆర్ఆర్ సినిమాకి వచ్చిన హైప్, బిజినెస్ లెక్కలు దృష్టిలో ఉంచుకొని ఈ స్థాయిలో డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 50 కోట్లు అంటే ఓ విధంగా చాలా పెద్ద మొత్తం అని చెప్పాలి. అయితే ఎన్టీఆర్ కి ప్రస్తుతం గ్లోబల్ స్టార్ ఇమేజ్ ఉంది. దాంతో పాటు దేవర సినిమాపై భారీ హైప్ ఉంది.మూవీ కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకంతో చిత్ర యూనిట్ ఉంది. ఈ కారణంగానే 50 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. నైజాం అంటే ఎక్కువగా దిల్ రాజు, మైత్రీ, ఏషియన్ పేర్లు వినిపిస్తూ ఉంటాయి. వారు మార్కెట్ లెక్కలు కరెక్ట్ గా అంచనా వేసి సినిమాని కొంటారు. ముందు సినిమా హిట్ అయ్యిందని నెక్స్ట్ మూవీపైన భారీగా పెట్టుబడులు పెట్టే సాహసం చేయలేరు. మరి దేవర కోసం డిమాండ్ చేస్తోన్న 50 కోట్లు ఎవరైనా ఇచ్చి నైజాం రైట్స్ సొంతం చేసుకుంటారా లేదా అనేది చూడాలి. దేవర కంప్లీట్ అయిన వెంటనే ఎన్టీఆర్ వార్ 2 మూవీ షూటింగ్ లో జాయిన్ అవుతాడు.

## ఆ విషయంలో నేను బ్యాడ్ : చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయిని మించి గుర్తింపు దక్కించుకున్నాడు అనడంలో సందేహం లేదు. హీరోగా చరణ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాల వైపు ఇండియన్ సినీ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా చూస్తున్నారు. మరో బ్లాక్ బస్టర్ చరణ్ నుంచి వస్తుందనే నమ్మకంతో మెగా ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రేమికులు అంతా కూడా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ ను మొదలు పెట్టిన చరణ్ త్వరలో బుచ్చిబాబు దర్శకత్వంలో కూడా సినిమాను చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఒక వైపు నటుడిగా బిజీగా ఉంటూనే మరో వైపు నిర్మాతగా కూడా తన పనులు చూసుకుంటూ ఉన్న చరణ్ వ్యాపారాల విషయంలో మాత్రం ఆసక్తి చూపడం లేదు. గతంలో వ్యాపారంలో అడుగు పెట్టి నిరాశ పడ్డ చరణ్ తాను ఒక బ్యాడ్ బిజినెస్‌మెన్ అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. నా జీవితానికి సంబంధించిన ప్రతి నిర్ణయాన్ని నేను ఆలోచించి తీసుకుంటాను. నేను ప్రతి విషయంలో కూడా స్పష్టంగా ఉంటాను అన్నట్లుగా చరణ్ చెప్పుకొచ్చాడు. నిద్ర పట్టని రాత్రులు గడిపే వ్యాపారం చేయాలని ఉపాసన కూడా కోరుకోదు అన్నట్లుగా చరణ్ చెప్పుకొచ్చాడు. రామ్ చరణ్, ఉపాసన దంపతుల యొక్క కూతురు క్లింకార రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఈ మెగా దంపతులు తమ కూతురు ఫేస్ ను ఇంకా రివీల్ చేయలేదు. అయినా కూడా సోషల్ మీడియాలో క్లింకార విషయాలు తెగ చర్చకు వస్తూనే ఉంటాయి.





## జిమ్ లో అందాల మాళవిక

పదేళ్ల క్రితం మలయాళ చిత్రం పట్టం పోలె సినిమా తో సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈ అమ్మడు కెరీర్ లో చాలా స్లోగా సినిమాలు చేస్తూ వస్తోంది. ఈ పదేళ్లలో ఆమె చేసిన సినిమాలు చాలా తక్కువే. అయితే సోషల్ మీడియాలో మాత్రం మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. తెలుగు లో ఇప్పటి వరకు ఒక్క సినిమా కూడా చేయకున్నా కూడా డబ్బింగ్ సినిమాలు మరియు అందాల ఫోటో షూట్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. రెగ్యులర్ గా ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరో ఫోటోతో మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈసారి జిమ్ లో వర్కౌట్స్ చేయడం మానేసి సెల్ఫీ తీసుకుంది. నడుము నాభి అందం చూపిస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఈ సెల్ఫీ కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం తమిళంలో తంగలాన్ సినిమాలో నటిస్తోంది. మరో వైపు హిందీలో ఒక సినిమా ను చేస్తుంది. ఇక తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మారుతి ప్రభాస్ సినిమా లో కూడా మాళవిక మోహనన్ ఒక హీరోయిన్ గా కనిపించబోతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.



# కార్మిక నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

హైదరాబాద్,జనవరి16, ప్రజా కలం ప్రతినిధి

కార్మిక నాయకులు మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వి ఎస్ టి వర్కింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి



ఐలీ ప్రభాకర్,బాబీ,రవి యాదవ్,నరేందర్ గౌడ్, రణధీర్ రెడ్డి,మధు, సత్యనారాయణ,మల్లేష్ తదితరుల ఆధ్వర్యంలో విఎస్ టి యూనియన్ ఆఫీసులో కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి కార్మికుల పక్షాన ఉంటూ వివిధ కంపెనీలకు వర్కింగ్ యూనియన్ అధ్యక్షునిగా గెలుపొంది ఉన్నాడని కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ముందుండే నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## శబరిమలకు బయలుదేరిన మానవసేవే మాధవసేవ అధ్యక్షుడు,గురుస్వామి

మల్కాజిగిరి,జనవరి16,(ప్రజా కలం ప్రతినిధి)

మండల దీక్ష పూర్తి చేసుకుని, మంగళవారం మల్కాజిగిరి నియోజకవర్గం,గౌతమ్ నగర్ డివిజన్ ఏకలవ్య నగర్ లో గల ఆంజనేయ స్వామి



ఆలయంలో,ఉదారి సత్యనారాయణ యాదవ్ గురు స్వామి,కృష్ణ గురుస్వామిల నేతృత్వంలో శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం ఆర్గనైజింగ్ సెక్రటరీ,మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు,ఆదర్శ్, శిరీష్ తమ బృందంతో ఇరుముడి కట్టుకొని శబరిగిరికి పయనమయ్యారు. కార్యక్రమంలో రత్నం,మల్లికార్జున్,భయమ్మ,మంగ, కవిత,జ్యోతి కుమార్,మహేష్ , పరశు రాం,శ్రీనివాస్,పవన్,ఆకాష్ ,నితిన్, అభిరామ్,అనుదీప్,తదితరులు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి,జనవరి16,(ప్రజా కలం ప్రతినిధి) మల్కాజిగిరి ఆనంద్



బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆర్ యు బి పక్కనగలా బాబా ఆలయంలో మకర సంక్రాంతి పురస్కరించుకొని బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్య పండిత్ మాట్లాడుతూ అలంకరణ విశేష పూజ కార్యక్రమాలను పండుగను పురస్కరించుకొని చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొడిపాక నారాయణ

యాదాద్రి భువనగిరి జిల్లా: 16 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా కాచార గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయంలోని ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కొడిపాక నారాయణ దంపతులు. ఈ సందర్భంగా కొడిపాక నారాయణ మాట్లాడుతూ కాచారం గ్రామ సమీపంలో పచ్చని పొలాల మధ్యలో ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న దేవాలయానికి రావడం మా జన్మ సుకృతమని మంగళవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించడం దేవాలయాన్ని మూడు దశాబ్దాల క్రితం నిర్మానించి భక్తులకు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు విరాజిల్లుతుండడం ఇంతటి మహోన్నతమైన దేవాలయాన్ని ఆలస్యంగా నైనా సతీ సమేతంగా సందర్శించుకునే అవకాశాన్ని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి ద్వారా లభించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# 'కన్నుల పండువగా సంక్రాంతి, భోగి, కనుమ' వేడుకలు

### - భోగి మంటలు, అందమైన రంగవల్లులతో మెరిసిన తెలుగు లోగిల్లు....
### - గాలిపటాల ఎగరవేతలో పోటీపడ్డ యువత, చిన్నారులు



ఎల్లారెడ్డి జనవరి 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలను మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం భోగి పండుగను నిర్వహించి, చిన్నారులకు భోగిపళ్ళను పోశారు. అంతకుముందు పలువురు తమ తమ వాకిళ్లలో భోగిమంటలు వేసి, వాటి చుట్టూరా తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. సోమవారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి ఇళ్ల ముందట అందమైన రంగవల్లులు వేశారు. అనంతరం వివిధ రకాల పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి సామూహిక భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. యువకులు గాలిపటాలు ఎగరవేయడంలో పోటీపడి ఆనందించారు. అంతేకాకుండా క్రికెట్ వంటి ఇతర ఆటలు ఆడుకుంటూ పండగ సెలవులను ఎంజాయ్ చేశారు. మంగళవారం కనుమ పండుగ సందర్భంగా రైతులు తమ పశువులను శుభ్రపరిచి అందంగా అలంకరించి వాటికి తీపి వంటకాలు తినిపించారు. ఈ సంవత్సరం పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేవుళ్లను వేడుకున్నట్లు పలువురు రైతులు తెలిపారు.



మూడు రోజులపాటు ఏ ఇంటి ముందు చూసిన అందమైన రంగవల్లులే దర్శనమిచ్చాయి.

# తెలంగాణలో నాలుగో పారిశ్రామిక విప్లవం

### హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సీ4ఐఆర్
### ఫిబ్రవరి 28న బయో ఏషియా సదస్సులో ప్రారంభం
### ఫోరమ్ చీఫ్ బొర్గె బ్రెండే, సీఎం రేవంత్‌రెడ్డి సంయుక్త ప్రకటన

**హైదరాబాద్, జనవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అధ్వర్యలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ హైదరాబాద్?లో ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది. బయో ఏషియా 2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. దీంతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్?రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే (స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్ స్కేప్) సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకుంటుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరిపింది. అనంతరం సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలంగాణకు విశిష్ట సహకారం అందించింది.

'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయి. అందుకే రెండింటి మధ్య అద్భుతమైన సమన్వయం కుదిరింది. జీవన విధానాలు, జీవన నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నాం. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తోంది.

ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చు..' అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. 'ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్వించే ఆలోచనలున్నాయి. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది..' అని సీఎం అన్నారు. 'హెల్త్ టెక్? హబ్?గా తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చటంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుంది..' అని సీఎం వెంట దావోస్? పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. 'హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తుకు నాయకత్వం వహించేందుకు సరిపడేన్ని అవకాశాలెన్నో భారతదేశానికి ఉన్నాయి. అందులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంది. ప్రపంచంలోనే మొదటి ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా ఏర్పాటుతో తెలంగాణ మరింత కీలకంగా మారనుంది. ప్రభుత్వ రంగంతో పాటు స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ మధ్య సమన్వయ సహకారం కుదర్చటంతో పాటు ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) విభాగంలో ఉద్యోగాల కల్పనకు మద్దతుగా నిలుస్తుంది. ఫోరమ్ అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న డిజిటల్ హెల్త్‌కేర్ ట్రాన్స్ఫర్మేషన్ లక్ష్యం నెరవేరుతుందనే విశ్వాసముంది. దీంతో రోగులకు మెరుగైన సేవలు అందించడం, అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణలో సాంకేతిక విధానాలకు చొరవ చూపుతుందనే నమ్మకముంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఈ కేంద్రం ప్రారంభమవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రభావాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తుంది..' అని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జి?క్యూటివ్? కమిటీ మెంబర్ డాక్టర్ శ్యామ్ బిషెన్ సంతోషం వ్యక్తం చేశారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ నెట్‌వర్క్ అయిదు ఖండాలలో విస్తరించింది. తెలంగాణ సెంటర్.. ప్రపంచంలో 19వది. హెల్త్‌కేర్ మరియు లైఫ్ సైన్సెస్ నేపథ్యంతో ఉన్నమొదటి కేంద్రం హైదరాబాద్లోనే ప్రారంభమవనుంది. ఆసియాలోనే తెలంగాణ ప్రముఖ లైఫ్ సైన్సెస్ హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారు. దీనికి స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్ పాలసీల రూపకల్పన, వాటి అమలుకు నాయకత్వం వహిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇంక్యుబేటర్ల ద్వారా రాబోయే 5 సంవత్సరాలలో 20,000 స్టార్టప్‌లపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో దాదాపు సగం మంది ఉద్యోగులు ఫార్మా, మెడ్‌టెక్ మరియు బయో టెక్నాలజీ రంగాలలో పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రారంభంతో మరిన్ని ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. ఆరోగ్య సంరక్షణలో కొత్త సాంకేతిక విధానాలు అందుబాటులోకి వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది.

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో గజ్వేల్ కుర్రోడు

గజ్వేల్:16 జనవరి 2024
( ప్రజా కలం ప్రతినిధి)

జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో గజ్వేల్ వాసి 67వ జాతీయస్థాయి పాఠశాల క్రికెట్ పోటీలకు బాకీ ఈశాంత్ ప్రేమ్ చరణ్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి అండర్ 17 కోచ్ తెలిపారు. గజ్వేల్ కి చెందిన బాకీ ఈశాంత్ ప్రేమ్ చరణ్ గత డిసెంబర్ లో గద్వాల్ లో జరిగిన టోర్నీలో ఐదు మ్యాచ్లలో పది వికెట్లు తీశాడు, రెండు అర్ధ సెంచరీలు చేశాడు. అందుకు గాను రాష్ట్ర స్థాయిలో ఈనెల 16 నుండి 23 వరకు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో జరుగుతున్న అండర్ 17 టోన్ లో పాల్గొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ క్రికెట్



అసోసియేషన్ అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్ అభినందించాడు. మరియు ఇతర క్రీడా అధ్యక్షులు కూడా గజ్వేల్ ప్రజలు అభినందించారు

# పదవులకు వేళాయెరా

హైదరాబాద్, జనవరి 16: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. నాయకులను నామినేటెడ్ పోస్టులు ఊరిస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టిపెట్టింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తొలి విడతగా పది మందికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత ఆయా పదవులు దక్కిన నేతల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. లోక్ సభ ఎన్నికల్లోపు నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. తద్వారా లోక్ సభ ఎన్నికల్లో పార్టీ నేతలను ప్రోత్సహించినట్లు ఉంటుందని, ఐదేళ్ల పాటు పార్టీని పటిష్టంగా ఉంచేందుకు ఈ పదవులు ఉపయోగపడతాయని కాంగ్రెస్ భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే 10 నుంచి 15 మందితో ఓ లిస్టును తయారు చేసినట్టు కాంగ్రెస్ కీలక నేత ఒకరు తెలిపారు. నామినేటెడ్ పదవుల ఎంపికపై శుక్రవారం రాత్రి కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి తదితరులు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులకు సంబంధించి కసరత్తు చేసినట్టు చెప్పారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ సందర్భంగా ఆ లిస్టును సీఎం రేవంత్, దీపాదాస్ అందజేశారని తెలుస్తున్నది. ఆ లిస్టుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీలతో చర్చించి ఫైనల్ చేస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.పదవుల జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నం ముమ్మరం చేశారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల కోసం రాష్ట్ర సచివాలయం, గాంధీభవన్ చుట్టూ ఆశావహులు తిరుగుతున్నారు. సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 54 కార్పొరేషన్ల చైర్మన్లు, ఆరు ఎమ్మెల్సీలు, మరో ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉన్నది. ఎమ్మె ల్సీ పదవుల కోసం సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, మధుయాష్కీగౌడ్, జగ్గారెడ్డి వంటి వారు ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అలాగే ఎమ్మెల్యే టికెట్ దక్కని అద్దంకి దయాకర్ వంటి నేతలకు అధిష్ఠానం ఎమ్మె ల్సీ హామీ ఇచ్చింది. దీంతో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ తీవ్రంగా నెలకొంది. వీటికి తోడు పార్టీకి చెందిన ఆర్గనైజేషన్ల చైర్మన్లు, పార్టీ అనుబంధ విద్యార్థి సంఘాల నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్లను వదులుకున్న తమకు తొలి విడతలోనే అవకాశం దక్కుతుందని కొందరు నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ చాలా మంది ఏళ్ల తరబడి పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేశారు. అలాంటి నేతలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి మాత్రమే ఇవ్వాలనేది అధిష్ఠానం ఉద్దేశమని ప్రచారం జరుగుతోంది. పార్టీలోనే ఉంటూ పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిని, ఎన్నికల సమయంలో పార్టీ మారే ఆలోచన చేసిన వారిని పక్కన పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది.

# ప్రాణాలు తీసిన పతంగులు

హైదరాబాద్ : సంక్రాంతి పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహించే పతంగుల పండుగ ప్రాణాలు తీస్తోంది. సరదాగా, ఆనందంగా జరుపుకోవాల్సిన కైట్ ఫెస్టివల్ కారణంగా పలువురు మృత్యువాత పడ్డారు. హైదరాబాద్ లో పతంగుల కారణంగా పలువురు మృతి చెందారు. బిల్డింగ్స్ పైకి ఎక్కి గాలిపటాలు ఎగరవేస్తూ పలువురు యువత ప్రాణాలు కోల్పోతున్నారు. నగరంలోని వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఇప్పటివరకు ముగ్గురు యువకులు నిర్లక్ష్యంగా గాలిపటాలు ఎగురవేస్తూ ముత్యువాత పడ్డారు. అత్తాపూర్ లో తనిష్క్, నాగోల్ లో శివ ప్రసన్న, పేట్ బషీరాబాద్ లో ఆకాష్ చనిపోయిన వారిలో ఉన్నారు. ఇక, పతంగుల మాంజా వైర్ చుట్టుకొని లంగర్ హౌస్ లో ఆర్మీ జవాన్ కోటేశ్వర రెడ్డి మరణించారు. మాంజా వైర్ మెడకు చుట్టుకోవడంతో ఆయన గాయపడ్డారు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

రోడ్డు, చెట్లు, కరెంట్ స్థంభాలపై ఎక్కడపడితే అక్కడ ప్రమాదకరంగా మాంజా వేలాడుతూ కనిపిస్తోంది. కాగా, పతంగుల మాంజాను ఎప్పటికప్పుడు జీహెచ్ఎంసీ అధికారులు తొలగించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com